మనం మహబూబ్‌నగర్
వనపర్తి - గద్వాల్ - నాగర్‌కర్నూల్
గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 16

గ్రామాల్లో ప్రతి ఒక్కరు మారుగుదొడ్లు నిర్మించుకోవాలి

- ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి
- అధికారులు వీటిపై అవగాహన కల్పించాలి
- పంచాతిరాజ్ శాఖ మంత్రి జూపల్లి

2 లో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

చిచి..కంపు

- చుట్టూ మురుగు మధ్యలో దవాఖాన
- ధర్మాసుపత్రిలో దుర్గంధం
- చికిత్సకు వెళ్లాలంటే ఈ చింత తప్పదు
- పట్టించుకోని వైద్యాధికారులు



మురుగు నీటిలో మంగనూరు ప్రభుత్వాసుపత్రి


నాగర్‌కర్నూల్ మనం ప్రతినిధి/ బిజినేపల్లి, జనవరి 3, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యం కోసం కోట్లాదిరూపాయలు ఖర్చు చేస్తు ప్రయివేట్ వైద్య సేవలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలను అందించేందుకు వైద్య ఆరోగ్య సేవలు పనిచేసు న్నాయి. బిజినేపల్లి మండల పరిధిలోని మంగనూర్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(సబ్ సెంటర్)కు రోగం వచ్చింది. అంటే మురుగు నీటితో కంపు కొడుతున్నా, కనీస వసతులకు నోచుకోలేక అవస్థలు పడుతున్న ఆసుపత్రికి మాత్రం రోగులు రావాలంటే నానా అవస్థలు పడుతున్నారు. ఎందుకంటే చిన్న నీటికొలనును తలపించే విధంగా మురుగునీరు

వివరాలు 2 లో

'పవర్' మాదే

- 24 గంటల విద్యుత్ సరఫరా మాదంటేమాదే..
- కాంగ్రెస్ హయాంలో అన్ని ఏర్పాట్లు చేశాం : కాంగ్రెస్
- సీఎం కేసీఆర్ పనితీరే నిరంతర విద్యుత్ : గూలాబీ తమ్ముళ్లు
- 24 గంటల విద్యుత్‌తో భూగర్భ జల నిల్వకు గండి
- బోరుమోటర్లను ఆఫ్ చేసే పరిస్థితి ఉండదు
- పక్క బోర్ల ప్రభావంతో బోర్లలో నీరు తగ్గుతుందని రైతుల భయం
- భవిష్యత్‌పై పెను ప్రభావం
- వర్షాభావ పరిస్థితుల్లో గడ్డుకాలం
- చుక్కనీటి కోసం పాట్లు తప్పవు !

రైతులు సాగు చేసిన పశుగ్రాసం



2 లో

కల్వకుర్తి ప్రాంతానికి తరలి వస్తున్న సాగునీరు



తుమ్మిళ్ల ఎత్తిపోతల పనులను పరిశీలిస్తున్న సీఈవో, కలెక్టర్, ఎస్పీ

వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరు

- 8న మంత్రి హరీశ్‌రావు రాక
- తుమ్మిళ్ల లిఫ్టును పరిశీలించిన సీఈవో, కలెక్టర్

2 లో

'పవర్' మాదే

కల్వకుర్తి, జనవరి03, మనంన్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం నూతన రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతం కావడం తత్యమని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయమని రాజకీయ పండితులు, సీమాంధ్రనేతలతో పాటు, తెలంగాణలోని తల పండిన నాయకులు పేర్కొన్నారు. అనతి కాలంలోనే అనేక సమస్యలకు చరమగీతం పాడుతూ అనేక అంశాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందంజలో కొనసాగుతుంది. ఈ ఘనత అంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా మలి తెలంగాణ ఉద్యమంలో యావత్తు తెలంగాణ ప్రజలను ఒక్కతాటి పైకి తీసుకువచ్చి, అసాధ్యం అనుకున్న రాష్ట్ర ఆకాంక్షను సుసాధ్యం చేసిన టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కే దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణలో కరెంట్ తీగలు కేవలం బట్టలు ఆరేసుకునేందుకే ఉపయోగపడుతాయని పేర్కొన్న నేతల మాటలకు చెక్ పెడుతూ నూతన ఏడాదిలో జనవరి 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరాను ప్రారంభించింది. అయితే ఈ ఘనత తమ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పనితీరుతోనే సాధ్యమైందని టీఆర్ఎస్ నేతలు పేర్కొంటుండగా, ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చెందిన నాయకులు మాత్రం తమ ప్రభుత్వం హయాంలోనే విద్యుత్ సబ్‌స్టేషన్‌లు అత్యధి కంగా ఏర్పాటు చేయడం జరిగిందని తమ ఘనతతోనే టీఆర్ఎస్‌కు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేసే అవకాశం లభించిందని పేర్కొంటున్నారు. పరోక్షంగా తమ పనితీరుతోనే తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగే పరిస్థితులు వచ్చాయని ప్రతి పక్ష పార్టీ నేతలు ప్రచారం చేస్తూ అధికార, ప్రతిపక్ష నేతలు ఎవరికి వారు చంకలు గుద్దుకుంటున్నారు. దేశ చరిత్రలోనే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం అనేది తెలంగాణ రాష్ట్రానికి లభించిన గొప్ప గౌరవంగా చెప్పుకోవచ్చు. అయితే 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయడంతో భవిష్యత్‌లో మాత్రం పెను సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

పాతాలానికి భూగర్భ జలాలు...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నిరంతరాయంగా 24 గంటల పాటు విద్యుత్ సరఫరాతో బోరుబావులకు సంబంధించిన మోటర్లు రాత్రి, పగలు తేడా లేకుండా రోజంతా నడిచే పరిస్థితి నెలకొంది. వ్యవసాయ పొలాల్లోని ఓ రైతుకు చెందిన బోరుమోటర్‌ను ఆన్ చేసి అది నడుస్తున్న సమయంలో మరో రైతుకు సాగునీరు అవసరం లేకున్నా బోరుమోటర్‌ను ఆన్ చేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఓ రైతుకు చెందిన బోరుమోటర్ నడుస్తుంటే, పక్క పొలానికి చెందిన రైతు బోర్ ఆన్ చేయకుంటే తమ బోరుబావికి సరఫరా అయ్యే భూగర్భ జలం దారి మళ్లే ప్రమాదం ఉందనే ఉద్దేశ్యంతో రైతులంతా మూకుమ్మడిగా 24 గంటల పాటు బోర్లను నడిపే పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి వేళ వరి నాటుకు, పగలు ఆరుతడి పంటలైన వేరుశనగ, కూరగాయలు, పశుగ్రాసం తదితర పంటలకు నీటి సర ఫరా చేసేందుకు ఇప్పటికే అన్నధాతలు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నారు. అయితే రాత్రి, పగలు తేడా లేకుండా బోర్లను ఆన్ చేసి ఉంచడంతో ఎన్నాళ్లు ఈ తతంగం కొనసాగుతుందనే ప్రశ్నలు గ్రామీణ స్థాయిలో ప్రస్తుతం తలెత్తుతుంది. కొద్ది వారాల్లోనే బోరుబావులపై తీవ్ర ప్రభావం చూపుతూ బోర్లలోని నీటి శాతం ఎట్టి పరిస్థితుల్లో తగ్గే ప్రమాదం ఉందని పర్యావరణంపై కనీస అవగాహన ఉన్న వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వెయ్యి ఫీట్లు వేసినా చుక్కనీరు రాని వైనం...

కల్వకుర్తి ప్రాంతంలో ఇప్పటికే భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి. అయితే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పూర్తితో కల్వకుర్తి మండలంలో సాగునీరు అందడంతో ఒకింత పంటలను ఇప్పటికే పంటలను రైతులు సాగు చేశారు. అయితే ప్రస్తుతం పనుల కొనసాగింపు కోసం నీటిని వారం రోజుల క్రితం నిలిపివేయడంతో పంట సాగు చేసిన అన్నధాతలు తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు అప్పు చేసి, కేఎల్ఐ ద్వారా సాగునీరు అందిందనే ఉద్దేశ్యంతో పంటలను సాగు చేస్తే నీటిని నిలిపివేయడంతో పంటలు చేతికందే పరిస్థితి లేకుండా పోయిందని అన్నధాతలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని పాలమూర్ చౌరస్తా సమీపంలో 15 రోజుల క్రితం వెయ్యి ఫీట్ల వరకు బోరువేసిన చుక్కనీరు రావడం సంగతి దేవుడెరుగు కాని, తడి మట్టి సైతం కనిపించిన పాపాన పోలేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికేభూగర్భ జలాలు పాతాళానికి అడుగంటిందని ఆవేదన చెందుతున్న రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాతో భవిష్యత్ అందకారంగా కనిపించే పరిస్థితి నెలకొంది. ఏ ఒక్క రైతు సైతం బోర్లను నీటి అవసరం లేనప్పటికీ బోర్లు ఆఫ్ చేస్తారనుకోవడంలో అర్థం లేని పని అవుతుంది. తమ బోరుకు సరఫరా అయ్యే భూగర్భ జలాలు ఇతరుల బోర్లకు మల్లుతాయనే ఉద్దేశ్యంతో ఎట్టి పరిస్థితుల్లో బోర్లను ఆన్ చేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పరిణామం భవిష్యత్ తరాలపై, పర్యావరణంపై పెను ప్రభావం చూపుతుందని అన్ని వర్గాల ప్రజలు పేర్కొంటున్నారు. రోజంతా కరెంట్ సరఫరా చేస్తూ, బోరుమోటర్లకు ఆన్, ఆఫ్‌లను రైతులే స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోని అవసరం లేనప్పుడు బోరుమోటర్లను ఆపేయాలని పేర్కొనడంతో ఒరిగేదేమి ఉండదని యావత్తు తెలంగాణ ప్రజలు పేర్కొంటున్నారు. రికార్డుల కోసం, ఎన్నికల్లో లాభం పొందాలనే ఉద్దేశ్యంతో భవిష్యత్ తరాల జీవితాలను ప్రశ్నార్ధకంగా మార్చకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యహరించాలని, అధికార పక్షం మాదిరి ప్రతిపక్షం సైతం గొప్పలకు పోకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల గొంతుకై ముందుకు సాగాలని ప్రజలు కోరుతున్నారు.

చిచ్చి..కంపు

మొదటి పేజి తరువాయి

చేరి సబ్ సెంటర్‌లోకి ప్రవేశించాలన్నా, మురుగునీటిలో నుంచి వెళ్ళాల్సిందే, అందులో పిచ్చిమొక్కలు, వరహాలు(పందులు) చేరి దుర్గదం వెద జల్లేలా ఈ సబ్ సెంటర్ అంతా మురుగు మయ మైంది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్నది.ఈ సబ్ సెంటర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రధాన మార్గంలో ఉంది ఈ గ్రామం సుమారు 5వేల జనాభా కల్గిన ఈ గ్రామంలో లట్టుపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుబంధంగా ఉంది ఈ ఆసుపత్రి.ఈ ఆసుపత్రిలో బాలింతలకు, గర్భిణీలకు, 5 సంవత్సరాల లోపు పిల్లలకు వైద్య సేవలను అందిస్తారిక్కడ కానీ ఈ సబ్ సెంటర్‌కు సుస్తైంది ఆసుపత్రికి ప్రహరి లేదు. వైద్యాధికారులు మాత్రం వస్తుంటారు పోతుంటారు. ఆసుపత్రిని మాత్రం పట్టించుకుంటలేరు. అవస్థలు పడుతూ వస్తున్నారు రోగులు, ప్రజలు. జిల్లా వైద్యాధికారులకు మాత్రం వైద్య సేవలను అందించి నందుకు ఉత్తమ అవార్డులు ప్రభుత్వాలు అందజేస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ కనబర్చుతున్నప్పటికి జిల్లా యంత్రాంగం ఆసుప్రతుల బాగోగులుపట్టించుకోవడంలో వైద్య శాఖ నిర్లక్ష్యం వహిస్తుందని చెప్పకనే చెప్పవచ్చు. ఆసుపత్రులకు నిధుల కేటాయింపులో అలసత్వం వహిస్తూ ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసినట్లేనని ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు. ఇక్కడ ఉన్న సబ్ సెంటర్ దుస్థితిని పట్టించుకోకపోవడంతో మురుగు కుంటగా మారి వచ్చిపోయే రోగులకు కొత్త రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. వైద్యశాఖలో జిల్లా స్థాయి అధికారులకు మాత్రం ఉత్తమ అవార్డులను అందజేస్తూ ఆసుపత్రుల పనితీరునూ,పర్యవేక్షణ, పరిస్థితుల,స్థితిగతులను ఎక్కడ కూడా పట్టించుకున్న పాపన పోలే దు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాత్రం సబ్‌సెంటర్ స్థితిగతులను మెరుగు పర్చడంలో విఫలం చెందిందని ప్రజా సంఘాలు, విమర్శిస్తున్నాయి. పరిశుభ్రంగా ఉండాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి అ పరిశుభ్రంగా మారి దుర్గందం వెదజల్లుతున్నది. ఈ దుర్గందం వల్ల ప్రజలు రోగాలు భారీ పడే ప్రమాదం ఉంది.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఈ మురుగులో ఉన్న ఆసుపత్రిపై చర్యలు తీసుకుంటారా. ఉత్తమ అవార్డులు అందుకుంటారా అని ప్రజా సంఘాలు, వైద్యాధికారులును ప్రశ్నిస్తున్నాయి.

డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుధాకర్‌లాల్ వివరణ...

మంగనూరు సబ్‌సెంటర్‌లో మురుగునీరు చేరిన మాట వాస్తవమే. స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా మా సిబ్బందితో అక్కడి పరిసరాలను బాగుచేస్తాం. మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామని డిఎం అండ్ హెచ్‌ఓ చరవాణి ద్వారా తెలిపారు.

గ్రామాల్లో ప్రతి ఒక్కరు మారుగుదొడ్లు నిర్మించుకోవాలి

వీపనగండ్ల, జనవరి 3, మనం న్యూస్ః వీపనగండ్ల మండల కేంద్రంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ లావణ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పంచాయతిరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచులను, గ్రామ పంచాయతి కార్యదర్శు లను అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని నిర్మించుకొని పక్షంలో గ్రామ సర్పంచు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతి కార్యదర్శులు ఉండి నిర్మించుకునేలా కృషి చేయాలని అన్నారు. నిర్మించుకొని వారి పింఛన్లను నిలిపి వేయాలని కార్యదర్శులకు హెచ్చరించారు. అదే విధంగా డంపింగ్ యార్డులు, ఇంకుడుగుంతలు ప్రతి ఇంటికి నిర్మించుకోవాలని గ్రామ పంచాయతి కార్యదర్శులు దీనిపై శ్రద్ధ చూపి నిర్మించుకునేలా కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా ఉపాధి హామి పథకాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో చిన్నంబావి మండలం, వీపనగండ్ల మండలాల్లో ఎన్ని పూర్తి అయ్యాయని కార్యదర్శులను నిలదీసి అడగడం జరిగింది. స్మశాన వాటికలను ప్రతి గ్రామానికి వచ్చే లా కృషి చేస్తానని హామి ఇచ్చారు. అదే విధంగా తూంకుంట గ్రామం చివరి నుండి గోవర్ధనగిరి వరకు డబుల్ రోడ్డు మంజూరైందని నేటి నుండి పనులు కొనసాగిస్తారని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్య లను సర్పంచులకు, గ్రామ కార్యదర్శులను, ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో గ్రామ ప్రజలకు సమస్యలు రాకుండా సర్పంచులే వెంటుంటి పూర్తి చేయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే డిసెంబర్ 31 అర్ధరాత్రి 12గం టలకు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 24గంటల కరెం టు ఇవ్వడం జరిగిందని, గ్రామాలలో మినిట్యాం కులను ఏర్పాటు చేయించడం జరిగిందని, మిషన్ భగీరథ నుండి ఇంటింటికి నల్లాలను ఏర్పాటు చేయించడం జరిగిందని బంగారు తెలంగాణకు కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు.

తెలంగాణ ప్రభు త్వం వచ్చేకే రైతులకు గ్రామాలలో గోదాంల ఏర్పా ట్లు చేయించడం జరిగిందని, రైతులు ధర లేని సమ యంలో నిల్వ ఉంచుకోవడానికి ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ చంద్రారెడ్డి, డీఆర్ డీఓ గణేష్, తహశీల్ధార్ రమేష్‌రెడ్డి, ఎంపీడీఓ సుజాత, డీపీఓ వీరబుచ్చయ్య, మార్కెట్ ఛైర్మన్ రాంచంద్రరెడ్డి, వీఆర్‌ఓలు, గ్రామ పంచాయతి కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరు



మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

రాజోళి/వడ్డెపల్లి, జనవరి 03, మనం. న్యూస్ : తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే ఖరీఫ్ నాటికి ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని సిఇఓ ఖగేందర్ తెలిపారు. రాజోళి మండల పరిధిలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని సిఇఓ ఖగేందర్, ఎమ్మెల్యే ఎస్.ఎ. సంపత్ కుమార్, కలెక్టర్ రజత్ కుమార్ సైనీ, ఎస్పీ విజయ్ కుమార్‌లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తుమ్మిళ్ల ఎత్తిపోతల ద్వారా వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరు అందిస్తామని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని, 50శాతం పనులు పూర్తి అయినట్లు తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 150 క్యూసెక్కుల నీరు పంట పొలాలకు అందుతుందన్నారు. ఈ ప్రాంతంలోని పంట పొలాలు సస్యశ్యామలంగా మారుతాయని, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైతుల కలలు నెరవేరుతాయన్నారు. ఈ నెల 8న భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు, మంత్రులు జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డిలు తుమ్మిళ్ల లిఫ్టు పనులను పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జరుగుతున్న పనులు, రైతుల నష్టపరిహార పంపిణీ, మంత్రుల పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. వడ్డెపల్లి మండల పరిధిలోని బుడమొర్సు, జిల్లెడుదిన్నె గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను కలెక్టర్ రజత్ కుమార్ సైనీ, ఎస్పీ విజయ్ కుమార్‌లు పరిశీలించారు. ఈ నెల చివరి నాటికి మరుగుదొడ్ల నిర్మాణ పనుల లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. వీటి నిర్మాణం, ఉపయోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ ఇఇ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దారులు డి. వరలక్ష్మి, చంద్రమౌలి, ఎంపిడిఓ నర్సింహులు, పిఆర్ఏఇ ఖబీర్ దాస్, సర్పంచులు అంజనమ్మ, సరస్వతి, రాజోళి, వడ్డెపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాంరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయకులు కొంకల నాగేశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, వడ్డెపల్లి సూరి పాల్గొన్నారు.

ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

ఉచిత సిసి టివి సెక్యూరిటి సిస్టమ్ ట్రెయినింగ్

ఎంజేఆర్ ట్రస్టు డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి03, మనంన్యూస్ఃగత కొన్ని సంవత్సరాలుగా ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనీ, ఈ సారి కూడా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామనీ ఎంజేఆర్ ట్రస్టు డైరెక్టర్ జక్కా రఘునందన్‌రె డ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో మాట్లాడుతూ ఎంజే ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు గతంలో 800 మంది నిరుద్యోగులకు పోలీస్ శిక్షణ, ప్రస్తుతం 40 రోజుల నుండి పాలెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో డిఎస్సీ రాసే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని మహిళలకు ముగ్గుల పోటీలను ఈ నెల 4,5,6 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివివేకానంద జయంతిని దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల యువతకు జిల్లా జెడ్పీబాలురా ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 10,11,12 తేదీలలో కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు, యువకులు నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని యువతీ, యువకులకు సిసిటివి సెక్యూరిటి సిస్టమ్ ట్రెయినింగ్ ఉచిత శిక్షణ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు సిసిటివి సెక్యూరిటి సిస్టమ్ ట్రెయినింగ్‌ను ''ఇనిస్టూట్ ఆఫ్ ఫెరెఫెక్ట్ సెఫ్టీ అండ్ సర్వేలైన్స్'' కంపెనీతో ఉచిత శిక్షణను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం ఇనిస్టూట్ ఆఫ్ ఫరె ఫెక్ట్ సెఫ్టీ అండ్ సర్వేలైన్స్ డైరెక్టర్ కుశాల్ విజయ్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత లేకుండా చేయడమే ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ శిక్షణను ఇస్తున్నారు. సిసి టివి, ఫైర్ అల్లారమ్, బర్గులర్ అల్లారమ్, అసాసెన్ కంట్రోల్ ట్రెనింగ్‌లను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత శిక్షణ పొందడానికి పదవతరగతి చదివిన యువతీ, యువకులు అర్హులైన్నారు. ఆసక్తి గల యువతీ,యువకులు ఈనెల 15 తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శిక్షణ అనంతరం వారికి ఉపాధిని కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, టీఆర్ఎస్ మండలాధ్యక్షులు సుబ్బారెడ్డి, వేణుగోపాల్, కౌన్సిలర్ హబీబ్, నాయకులు భాస్కర్‌గౌడ్, తిరుమల్‌యాదవ్, ప్రవీణ్,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంజేఆర్ ట్రస్టు డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి

కమీషన్లకు అలవాటు పడిన కేసీఆర్ !

ప్రైవేటు పాఠశాలలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సి.మోహన్‌యాదవ్

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి3,మనంన్యూస్ః కమిషన్లకు అలవాటు పడి కేసీఆర్ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సి.మోహన్‌యాదవ్ విమర్శించారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలకు టీఆర్ఎస్ ప్రభుత్వం కొమ్ముకాసున్నదని, ప్రయివేట్ పాఠశాలల స్థితిగతులను అధ్యాయనం చేయడానికి ఆచార్య తిరుపతిరావు కమిటీ వేయడం జరిగిందని ఆ కమిటీ ప్రయివేట్ పాఠశాలలు సంవత్సరానికి ఒక సారి 10శాతం ఫీజులు పెంచుకోవచ్చని సిఫారసు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ కమిటీ వాస్తవాలను అధ్యాయనం చేసేదా లేక ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యానికి వత్తాసు పలికి లోపాయికారి ఒప్పందానికా అని ఆయన దుయ్యబట్టారు. గత ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా ప్రయివేట్ పాఠశాలలకు గుర్తింపునిచ్చి విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని తెలంగాణ ఏర్పడిన తరువాత టీచర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుతాడనుకుంటే సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తున్నదని ఆయన ఆరోపించారు. ఏ రాష్ట్రంలో లేని ఫీజులు మన తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. వనపర్తి జిల్లాలో పూర్వం నుండి విద్యాపర్తిగా పేరుందని వనపర్తి జిల్లాలో నర్సరీ పిల్లలకు రూ.30వేల వరకు ఫీజులు ఉన్నాయని విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేట్ పాఠశాలలో అడ్మిషన్, ట్యూషన్ ఫీజులు ఉండకూడదని ఆయన అన్నారు. ఫీజుల పట్టికను నోటీసు బోర్డులపై పెట్టకుండా ప్రభుత్వ విధానాలను అమలు చేయడం లేదని ఏ ఒక్క పాఠశాలలో ఒక్కో విధమైన ఫీజులు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చి పిప్పి తీస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆచార్య తిరుపతిరావు కమిటీని ప్రక్షాళన చేయాలని లేని యెడల బీజేవైఎం ఆధ్వర్యంలో కమిటీ విద్యా విధానాలను ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణ ప్రభుత్వంపై ప్రజాఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన హెచ్చరించారు.

కరెంటు స్తంభం ఎక్కిన సర్పంచు సామ్యానాయక్

ఖిల్లాగణపురం, జనవరి3, మనంన్యూస్ః ల్లాగణపురం మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ఆవరణలో గ్రామస్తుల సహకారంతో సర్పంచు సామ్యానాయక్ మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం ప్రారంభించారు. మైనార్టీలు ఈ స్థలంలో మా పూర్వీకుల సమాదులు ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోలీసులకు పిర్యాదు చేశారు. కొత్తకోట సీఐ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకున్న పోలీసులు మరుగుదొడ్ల, మూత్రశాలల నిర్మాణ ప్రారంభోత్సవాన్ని అడ్డుకోవడంతో గ్రామస్తులు బస్టాండ్ ఆవరణలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో నిరసనకు మద్దతు పలకడంతో ఆందోళన తీవ్రతరమైంది. ఎంపీపీ కృష్ణనాయక్, సీఐ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇవ్వడంతో గ్రామస్తులు నిరసన విరమించుకున్నారు. స్వచ్ఛ భారత్ కింద అవార్డు పొందిన గ్రామ బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని చర్చించుకోవడం విశేషం. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిన క్రమంలో సర్పంచు సామ్యానాయక్‌ను సీఐ మందలించాడని మనస్థాపం చెందిన బస్టాండ్‌లో మరుగుదొడ్డి నిర్మాణం పూర్తి చేయించాలని కోరుతూ ఖిల్లాగణపూర్ సర్పంచు సామ్యానాయక్ కరెంటు స్తంబం ఎక్కి కరెంటు తీగలను పట్టుకోవడానికి ప్రయత్నించారు. అక్కడే ఉన్న సీఐ, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తామని హామి ఇవ్వడంతో కిందకు దిగివచ్చాడు. ఆ సమయంలో గ్రామస్తుల అరుపులు కేకలతో బస్టాండ్ అయోమయంగా మారింది. ఆ సందర్భంగా సీఐ, గ్రామస్తుల మధ్య వాగ్వివాదం జరిగింది. సర్పంచు కిందకు దిగడంతో గ్రామస్తులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యాత్మక ప్రాంతాన్ని ఆర్డీఓ చంద్రారెడ్డి సందర్శించి రెండు రోజుల్లో భూసర్వే చేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



బస్టాండ్‌లో నిరసన తెలుపుతున్న గ్రామస్థులు



కరెంటు స్తంభం ఎక్కిన సర్పంచు సామ్యానాయక్

ఆన్‌లైన్‌పై ఏఎన్ఎంలకు శిక్షణ



ఏఎన్ఎంలకు ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇస్తున్న దృశ్యం

గోపాల్‌పేట, జనవరి3, మనంన్యూస్ః వైద్యాధికారులకు సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని ఆన్‌లైన్ చేయాలని బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోగల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల వివరాలు, జనన, మరణాల వివరాలు ల్యాప్‌టాప్ ద్వారా ఆన్‌లైన్ చేసే విధానాన్ని ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. గతంలో రికార్డుల ద్వారా వివరాలు పంపే వారని దాని ద్వారా అధికారులకు చేరే వరకు సమయం పట్టేదని ఏఎన్ఎండీఎల్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు అధికారులకు చేరుతుందన్నారు. ప్రతి ఏఎన్ఎం దగ్గర బిఎస్ఎన్ఎల్ నెట్‌తో ల్యాప్‌టాప్ ఇవ్వడం జరిగిందని ల్యాప్‌టాప్ వినియోగించుకొని ప్రతి రోజు ఆరోగ్య లక్షణాల నమోదును ల్యాప్‌టాప్ ద్వారా పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ విష్ణువర్ధన్‌గౌడ్, పీహెచ్ఎన్ మాణిక్య, సూపర్‌వైజర్ నిరంజన్, టీఓటీలు శివకుమార్, అరుణ్, డీఈఓలు పరుశరాములు, రాములు, గోపాల్‌రెడ్డి, రాజేందర్, భూషన్, భాగ్యలక్ష్మి, మండల మహిళా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళు అర్పిస్తున్న ఎబీవీపీ నాయకులు

ఎబీవీపీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి



సావిత్రిబాయికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

వనపర్తిటౌన్, జనవరి3, మనంన్యూస్ఃభారతీయ సంఘసంస్కర్త మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే జయంతి ఎబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ భరతచంద్ర మాట్లాడుతూ 1931లో జనవరి 3న మహారాష్ట్రంలోని సాతర జిల్లా నయగావ్ గ్రామంలో జన్మించిందని తెలిపారు. ఆమె చిన్న తనంలోనే జ్యోతిరావుపూలేను వివాహం చేసుకుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి అని అన్నారు. ఆమె నిరంతరం నిమ్నవర్గాల అభ్యున్నతికి మహిళా విద్యాకు కృషి చేసి కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన గొప్ప మహిళా అని కొనియాడారు. క్షుద్రులు, పురుషుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసి నూతన వ్యవస్థ కోసం తన ప్రాణాన్ని పనంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని ఆయన అన్నారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె కేవలం నాలుగు సంవత్సరాలలో 20 పాఠశాలలను స్థాపించిందని అన్నారు. ఆధునిక విద్యాద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణెలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందని, మహిళల సకల హక్కుల కోసం తమ సామాజిక బాధ్యతగా పోరాటం చేసిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, నరేందర్, రాజేష్, రామకృష్ణ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం

పోరాడిన వీరవనిత సావిత్రిబాయి పూలే

ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గంధం కల్యాణ్

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి3,మనంన్యూస్: మహిళలకు కనీస హక్కులు లేని రోజుల్లో అక్షరాలే ఆయుదంగా చేసి పోరాడిన వీరవనిత సావిత్రి బాయ్ పూలే అని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గంధం కళ్యాణ్, సాయిలీల కొనియాడారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు ఇంటికి మాత్రమే పరిమితమైన ఆ రోజుల్లో జ్యోతిబాబు తన భార్య సావిత్రిబాయ్ పూలేకి చదువు నేర్పి సమాజం కోసం కృషి చేశారని, భర్త చనిపోయినప్పుడు భర్త చితికి నిప్పు అంటించి కుల పెద్దల నోరు ముయించిందని వారు గుర్తు చేశారు. బాలికల చదువు కోసం ఎన్నో ఒడిదుడుకులను లెక్క చేయకుండా అవమానాలు పడుతూ దళితులకు చదువు చెబుతున్నప్పుడు అగ్రకులానికి చెందిన వారు ఎన్నో అవమానాలు చేసినా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగిందని వారు అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అయిన అందరికి విద్యా అందడం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు హక్కులు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు విమర్శించారు. ఇప్పటికి మన దేశంలో మహిళలపై దాడులు జరుగుతునే ఉన్నాయని కానీ ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్, సాయి, మాధవి, రేవతి, నవనిత్, రాజేశ్వరి, పల్లవి, మమత, శిరిష, నాగమణి, విద్యార్థినీలు పాల్గొన్నారు.


సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సావిత్రిబాయ్ పూలే ఆశయాలను కొనసాగిస్తాం

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బి.లక్ష్మయ్య

వనపర్తి న్యూటౌన్,జనవరి3,మనంన్యూస్: వెనకబడిన వర్గాల కోసం కృషి చేసిన సావిత్రిబాయ్ పూలే ఆశయాలను కొనసాగిస్తామని వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బి.లక్ష్మయ్య కొనియాడారు. బుధవారం పట్టణంలోని తెలుగు మత్స్యకారుల సంక్షేమ భవనంలో సావిత్రిబాయ్ పూలే జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సావిత్రిబాయ్ మహారాష్ట్రలోని నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న జన్మించిందని చిన్న తనంలోనే జ్యోతిరావు పూలేని వివాహం ఆడిందని చెప్పారు. వారి ఆదర్శాలకు అనుగుణంగా సంఘసంకర్తగా భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. వెనుకబడిన వర్గాల విద్యాబుద్దులు నేర్పించిన ఘనత ఆమెదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎర్రమన్నం, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందిమల్ల చంద్రమౌళి, పట్టణ ప్రధాన కార్యదర్శి కంచెరవి, జానంపేట శ్రీనివాసులు, కంచె నాగరాజు, సంగనమోని రవి, రామస్వామి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.


సావిత్రిబాయ్ చిత్రం ముందు నివాళు అర్పిస్తున్న నాయకులు

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మక్తల్ జనవరి 3,మనం న్యూస్: మక్తల్ పట్టణంలో మహాత్మా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రజా సంఘాలు, పాఠశాలల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు. బీఎస్పీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఎమ్మార్పీఎస్ టీవీవీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. పట్టణంలోని అక్షర పాఠశాలతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనూ సావిత్రిబాయి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. భారతదేశంలో మహిళలు చదువుకోవాలని తాపత్రయపడటంతో పాటు పూణె పరిసర ప్రాంతాల్లో సుమారు 40కిపైగా బాలికలు, మహిళల చదువు కోసం పాఠశాలలు స్థాపించిన మహనీయురాలు సన్మానించామని అన్నారు. తొట్ట తొలి మహిళా ఉపాధ్యాయురాలు జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను సన్మానించామని అన్నారు. వివిధ కార్యక్రమాల్లో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కోరె మారెప్ప, వాకిటి ఆంజనేయులు, నరేందర్, గుడిసె వెంకటయ్య, దత్తాత్రేయ, పాలప్ప, నర్సింహులు, కర్రెం అంజి, నగేశ్,అక్షర పాఠశాల డైరెక్టర్ ధర్మరాజు, రాఘవేందర్‌రెడ్డి, నాగరాజు, కతలయ్య, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలి

టీమాస్ ఫోరం


సావిత్రిబాయి పూలేకు నివాళ్లు అర్పిస్తున్న టీమాస్ ఫోరం నాయకులు

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 3,మనం న్యూస్ : సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించి ప్రభుత్వమే నిర్వహించాలని టీమాస్ ఫోరం జిల్లా కన్వీనర్ బొల్లె చంద్రకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సావిత్రి బాయి పూలే 187వ జయంతిని బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక విప్లవకారిణి, స్త్రీలకు స్వేచ్ఛ అభ్యుదయ హక్కులు కల్పించిన మానవతామూర్తి సావిత్రిబాయి పేలే భర్త జ్యోతిరావ్‌పూలే సహకారంతో మహిళలకు చదువు నేర్పించి వారి హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన గొప్ప మాతృమూర్తి అని కొనియాడారు. అందుకనే సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, కుశాల్‌దేవి, యాదమ్మ, వెంకట్రాములు, ప్రవీణ్, రాములు, విష్ణు, ఉస్సేన్, సుల్తానాబేగం, దనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి


సావిత్రి బాయ్ పూలేకు నివాలర్పిస్తున్న నాయకులు

కొత్తకోట, డిసెంబర్3, మనం న్యూస్: మండల కేంద్రంలో సావిత్రి బాయ్ పూలే జయంతిని టీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ,బహుజన పార్టీ, బిసి సంక్షేమ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ చెన్నకేశవ రెడ్డి, పాపయ్యగారి కృష్ణ రెడ్డి, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు యుగెందర్ యాదవ్ పూలే చిత్ర పటానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో మహిళలు చదువుకోవాలంటే సమాజంలో చిన్నచూపు చూసెవారు. సావిత్రి పూలేకు ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఉపాధ్యాయ వృత్తిని విడకుండా చదువును బోదించేదిని వారు అన్నారు. ఈ నాటి మహిళలు విద్యార్థినిలు సావిత్రి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయెజ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిలు యాదవ్, శ్రీనుజీ, టీఆర్ఎస్ పార్టీ మండల ప్రదాన కార్యదర్శి మిషేక్, వసిం, రాములు యాదవ్, బహుజన సమజ్ పార్టీ దేవరకద్ర నియోజక వర్గం ఇన్ చార్జీ వినోద్ కుమార్, బహుజన సమజ్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్, బిసి సంక్షేమ నాయకులు శోభన్ కొండన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

జడ్చర్ల రూరల్ జనవరి 3,మనం న్యూస్: జడ్చర్ల మండలంలోని గంగాపూర్‌గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెడ్‌మాస్టర్ రవీంద్రనాథ్‌చారి సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పిఎస్ నాయకులు గంగాపూర్ భీంరాజ్, తాలుకా నాయకులు ఉస్సేన్ మాదిగ, సీపీఎం జిల్లా నాయకులు జగన్‌లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా టీచర్ అని ఆమెను స్పూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నతస్థాయిలోకి ఎదగాలని ఇకపై ప్రతి సంవత్సరం ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. సావిత్రిబాయిపూలే 1831లో మహారాష్ట్రలోని ఒక మారుమూల గ్రామంలో జన్మించిందని 9సంవత్సరాల వయస్సులోనే జ్యోతిరావుపూలేను వివాహం చేసుకుందని, దేశంలో మొట్టమొదటి టీచర్‌గా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి విద్యను అందించిన మహానుభావురాలు అని వారుకొనియాడారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సావిత్రిబాయిపూను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్ల బృందం విజయలక్ష్మి, శోభారాణి, పద్మబాయి, సత్యనారాయణ, సురేష్, నారాయణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హెడ్ మాస్టర్

మార్కెట్ యార్డుకు పోటెత్తిన కందులు

మక్తల్ జనవరి 3,మనం న్యూస్: మఖ్తల్ పట్టణంలోని మార్కెట్‌యార్డుకు బుధవారం కందులు పోటెత్తాయి. ఆది, సోమ వారాలు రెండు రోజులు సెలవుదినాలు కావడంతో, ఆ రోజుల్లో టోకెన్ ఇచ్చిన వారికి బుధవారం మార్కెట్‌కు పంటను తీసుకురావాల్సిందిగా విజ్ఞప్తి చేయడంతో మార్కేట్‌యార్డు మొత్తం కందుల కొనుగోళ్లతో కిటకిటలాడింది.కేంద్రం ప్రకటించినమద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం 200బోనస్ కలుపుకుని మొత్తం రూ.5450కేటాయించడంతో, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రంలోనే పంటను అమ్మేందుకు క్యూలు కడుతున్నారు. ముందుగా తెలిపిన ప్రకారం సాగు ధృవీకరణ పత్రంతోపాటు శాంపిల్ తీసుకువ చ్చి టోకెన్ తీసుకుంటున్నారు. అనంతరం షెడ్యూల్ ప్రకారం కేటాయించిన సమయంలోనే కందులను అమ్ముతున్నారు. దీనికి తోడు హాకా ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన వెంటనే నాలుగైదు రోజుల్లో నేరుగా అకౌంట్లలో నగదు జమ చేసేందుకు ఏర్పాట్లు


మార్కెట్ యార్డుకు పోటెత్తిన కందులు

చేస్తున్నారు. ఆధార్ నెంబర్, పట్టాదారు పాస్ పుస్తకంతోపాటు బ్యాంక్ అకౌంట్ పుస్తకం వెంట తీసుకురావాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. తేమ 12శాతం ఉన్నంత వరకు మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మార్కేట్ కమిటి చైర్మన్ పి. నర్సింహాగౌడ్ స్పష్టం చేశారు. కేటాయించిన సమయంలోనే రైతులు పంటను మార్కెట్‌కు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

రైతులు ఆందోళన చెందవద్దు

పి. నర్సింహ్మా, మార్కేట్ కమిటి చైర్మన్


బిపి. నర్సింహ్మాగౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ మక్తల్

కందిపంట సాగు చేసిన రైతులు ఆందోలన చెందాల్సిన అవసరం లేదు. ఎక్కడాలేని విధంగా కందిపంటకు రూ.5450మద్దతు ధర చెల్లిస్తున్నాం. హాకా ఆద్వర్యంలో నాలుగైదు రోజుల్లో నేరుగా నగదు అకౌంట్లో జమ చేసేందుకు చర్యలు చేపడుతున్నాం కర్నాకట రాయిచూర్‌లో క్వింటాలుకు కేవలం రూ.4వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. మక్తల్ లోనే రైతులకు గిట్టుబాటు ధర అవుతోంది. తొందరపడి వేరేచోట్ల పంటను అమ్ముకోవద్దు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అన్నారు.

నగదు బదిలీవద్దు-రేషన్‌షాపులు కావాలి

ఉపాధి హామీ మెట్లను కొనసాగించాలి

ఆర్. వెంకట్రాములు

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 3,మనం న్యూస్: రాష్ట్రంలో రేషన్‌షాపులను తొలగించి నగదు బదిలీ ద్వారా ప్రజలకు బ్యాంకులలో బ్బులు లేని ఆలోచనను విరమించుకోవాలని ఉపాధిహామీ మెట్లను కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకట్రాములు డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు. ప్రజలకు రేషన్‌షాపుల ద్వారా 14రకాల వస్తువులను అందించాల్సింది పోయి ఉన్న బియ్యాన్ని కూడా పేద ప్రజలకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ మెట్లను తొలగించల నే ఉద్దేశంతో జీవో నెంబర్ 240తీసుకు వచ్చారని తెలిపారు. ఈ జీవో ద్వారా ప్రజలకు ఉపాధి హామీ చట్టందూరం చేసేందుకు పూనుకున్నారని మండిపడ్డారు. మెట్లను కొనసాగించి చట్టాన్ని పటిష్టంగా అమలు పర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల క్రింద నిర్వసితులు అవుతున్న వ్యవసాయ కూలీలకు 2913 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని తెలిపారు. ఉపాధి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్. వెంకట్రాములు

కోల్పోయిన చేనేత వృత్తిదారులకు ప్రత్యమ్నాయ ఉపాధి కల్పించాలని కోరారు., ఉపాది హామీ పనులను వెంటనే ప్రారంభించి కూలీలను ఆదుకోవాలని రోజు వారి కూలీ రూ.300ఇవ్వాలని 200పని దినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి మోహన్, హన్మంతు, పాండు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

తెలకపల్లి, జనవరి03, మనంన్యూస్ః మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం పిఆర్‌టియు 2018 క్యాలెండర్‌ను ఎంఈఓ రాజశేఖర్‌రావు, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బిచ్యానాయక్‌ల ఆధ్వర్యంలో పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్‌గౌడ్, మండల అధ్యక్షులు శేఖర్, నాయకులు అరవింద్, సాయిప్రకాష్, రాములు, సత్యనారాయణ, పాపన్నగౌడ్, అశోక్‌కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, పిఆర్‌టియు నాయకులు

డీల్లీకి వెంటనే అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి


మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మఖ్తల్ జనవరి 3,మనం న్యూస్: ఎస్సీ వర్గీకరణపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి డిల్లికి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని ఎమ్మార్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్పీ వర్గీకరణపై ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన మందకృష్ణమాదిగను రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసిందని, వెంటనే విడుదల చేయాలని కోరారు. మఖ్తల్ పట్టణంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి తహశిల్దార్ కార్యాలయం వరకు ర్యాలిగా వెళ్లారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి మోఓఆళ్లపై కూర్చుని నిరసన తెలపడంతోపాటు వినతిపత్రం అందజేశారు. మందక్రిష్ణను విడుదల చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణపై డిల్లికి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, లేకపోతే తమ కార్యాచరణను మరింత తీవ్రం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె వెంకటయ్య, కర్రెం అంజి, జిర్గన్ నగేష్, అర్జున్‌రాజు, నర్సింహులు, మారుతి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన యాత్రను జయప్రదం చేయండి

టీమాస్ జిల్లా కోకన్వీనర్ గోపాస్‌లక్ష్మణ్


ఎన్నికైన నూతన కమిటితో టీమాస్ జిల్లా కోకన్వీనర్ గోపాస్‌లక్ష్మణ్

తెలకపల్లి, జనవరి03, మనంన్యూస్ః తెలకపల్లి టీమాస్ అధ్యాయన యాత్రను జయప్రదం చేయాలని టీమాస్ కోరం జిల్లా కోకన్వీనర్ గోపాస్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్నారం గ్రామంలో టీమాస్ ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఈనెల 1నుండి 10వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించేందుకు ఈ యాత్రను చేపట్టామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను రూపుమాపాలని కోరారు. అనంతరం టీమాస్ ఫోరం గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఆవాంచ సలేశ్వరం, కన్వీనర్‌గా మన్నెం వెంకటేష్, సభ్యులు దూళ్ళ హుస్సేన్, కోలే శంకర్, ఆర్. రాములుతోపాటు 27మందితో స్టీరింగ్ కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీమాస్ నాయకులు భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

మహిళల విద్యా ప్రదాత సావిత్రిబాయ్‌పూలే



సావిత్రిబాయ్‌పూలేకు నివాళులర్పిస్తున్న మహిళలు



జూనియర్ కళాశాలలో ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

ఆత్మకూర్, జనవరి 3, మనం న్యూస్ : సమాజ కట్టుబాట్లను, బ్రహ్మణవాద సంప్రాదాయలను, అధిపత్య వర్గాలను దిక్కరించి మహిళలకు విద్యాను అందించి విద్యా ప్రదాతగా చరిత్రలో నిలిచిపోయిన మహనీయురాలు సావిత్రిబాయ్ పూలే అని ఉమ్మడి మండలాల ఎపీఎం శ్రీనివాసులు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో ఏపీఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయ్ పూలే 187వ జయంతి వేడుకలను వేరువేరుగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం బడుగు, బలహీన వర్గాల మహిళలకు చదువు నేర్పించి వారిని చైతన్య పరిచిన మహనేత సావిత్రిబాయ్ అని అన్నారు. స్త్రీలకు పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యా, అంటరానితనం, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారని పేర్కొన్నారు. జనవరి 3 మహారాష్ట్రలోని నయాగావ్ గ్రామంలో జన్మించి కుల మత శాధంత్వ వాధులకు బయపడకుండా సామాజిక విప్లవం కోసం అలుపెరుగని ఉద్యమాలు చేసిందని వారు అన్నారు. తెలుగు తల్లి మనకు చదువు నేర్పలేదని సావిత్రిబాయ్ పూలే నేర్పించిందని వారు గుర్తు చేశారు. మహిళలు సావిత్రిబాయ్ పూలేను స్మరించుకొని వాడవాడల్లో ఆమె వర్ధంతి, జయంతి వేడుకలను జరుపుకొని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు అన్వర్‌పాషా, ఆంజనేయులు, భీసన్న, తిరుపతమ్మ, బుక్‌కీపర్ నవనిత, మండల మహిళా సభ్యులు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు రాజు, మహేష్, భాస్కర్, మోశ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం



మాట్లాడుతున్న నరేష్‌రెడ్డి

ఆత్మకూర్, జనవరి 3, మనం న్యూస్: తెరాస యువనాయకుడు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించడం పట్ల టీఆర్ ఎస్వీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు మారెడి నరేష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అతిథి గృహంలో బుధవారం టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు మారెడి నరేష్‌రెడ్డి మనంతో మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన నేపథ్యంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. రాజకీయ గురువుగా ఆయనను అభివర్ణించారు. చదువుతో పాటు తెలంగాణ రాష్ట్రం సీమాంధ్ర పాలనలో దోపిడికి గురైన పలు విషయాలను తమకు బోధించి ఉద్యమంలో కొనసాగేటట్లు చేశాడని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రధాన వ్యక్తి అని ఆయన అన్నారు. ఉద్యమంలో క్రియాశీల పాత్ర వ్యవహరించిన వారికి ముఖ్యమంత్రి సముచిత స్థానం కల్పించడం అభినందనీయమని కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన నాలుగు సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ప్రపంచంలోనే మొదటి స్థానం నిలిచి అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. వెనుకబడిన చేతి వృత్తులను ఆదుకున్న ఘనత కేసీఆర్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియమకాలు ప్రవేశపెట్టడంలో ముఖ్యమంత్రి ఆహార్నిషలు కృషి చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తెరాసకు బ్రహ్మరథం పడుతారని ఆయన జోస్యం చెప్పారు.

నాయీబ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

పెద్దమందడి,జనవరి3,మనంన్యూస్:ప్రతి మండల, గ్రామాలలో ఉన్న నాయిబ్రాహ్మణులు రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఎదగాలని జిల్లా నాయిబ్రహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య అన్నారు. పెద్దమందడి మండల పరిధిలోని జంగమాయపల్లి గ్రామంలో మండల స్థాయి నాయిబ్రహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం సభ్యులు అందరూ ఐక్యమత్యంగా ఉన్నప్పుడే సంఘాల ద్వారా అభివృద్ధి చెందుతారని అన్నారు. బ్యాంకులో అంక్షలు లేకండా వ్యక్తిగత రుణాలు చేతి వృత్తిదారులకు అందించాలని అన్నారు. విద్యా నేర్చుకున్నప్పుడే మనిషి విలువలు పెరుగుతాయని సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ భవనాలకు నిధులు ఏర్పాటు చేయాలని చెప్పారు. జంగమయపల్లి గ్రామ సమీపంలో కొమ్ములగట్టు దేవస్థానంపై కళ్యాణ కట్ట నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి నిధులు మంజూరు చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాలస్వామి, భాస్కర్, ఆరెపల్లి బాలస్వామి, రమేష్, రామస్వామి, శ్రీనివాసులు, గోవర్ధన్, వెంకటేష్, హరిబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణయ్య

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి

మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కళావతమ్మ

వనపర్తి మనం ప్రతినిధి, జనవరి3, మనం న్యూస్: ప్రముఖ గజల్ గాయకుడు శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ జిల్లా మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.కళావతమ్మ డిమాండ్ చేశారు. బుధవారం ఆమె ఒక ప్రకటనలో విడుదల చేశారు. సెలబ్రిటీగా పలువురికి ఆదర్శంగా, మార్గదర్శకంగా ఉండాల్సిన వ్యక్తి తన వద్ద చానెల్ ఉద్యోగం చేస్తున్న యువతిని లైంగికంగా వేధించడం సభ్యసమాజానికే తలవంపు అని అన్నారు. బతుకుదెరువు కోసం ఉద్యోగం చేసేందుకు వచ్చిన మహిళలకు తమ హోదా ఎరవేసి వారి అవసరాన్ని ఆసరా చేసుకొని వేధించడం దుర్మార్గం నీచాతినిచమని సెలబ్రెటీగా మహిళల జీవితాలతో ఆడుకునే శ్రీనివాస్‌పై చర్యలు తీసుకొని తగిన గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. మరో సారి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధైర్యంతో ఆ యువతి అతని అమానవీయతను బయట పెట్టడాన్ని అభినందిస్తున్నామని ఆమె అన్నారు. కేసును మరింత లోతుగా పరిశీలించి పని మనిషితో పాటు సంబంధం ఉన్న ఇతరులను పోలీసులు గుర్తించాలని డిమాండ్ చేశారు. గతంలో అతని వల్ల వేధింపులకు గురైన వారు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారి పేర్లు బయట పడకుండా పోలీసులు జాగ్రత్త వహించి అండగా నిలవాలని కోరారు. ఇందులో మహిళా సమాఖ్య సభ్యులు జయ, శిరిష, జయమ్మ, వెంకటమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో ఉచిత గురుకుల కోచింగ్



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్



సావిత్రిబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

గోపాల్‌పేట, జనవరి3, మనం న్యూస్ : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల హక్కులే మానవ హక్కులని నినదించిన మాతృమూర్తి గొప్ప సంఘసంస్కకర్త చదువుల తల్లి, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీలు, బాలికా విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉధ్యమకారిణి సావిత్రిబాయ్ పూలే జయంతిని మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో స్వేరోస్ ఇంటర్నెషనల్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, యుపీఎస్ పాఠశాలలో సావిత్రిబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. అదే విధంగా మండల పరిధిలోని పొల్కెపహాడ్ గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో సావిత్రిబాయ్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా స్వేరోస్ ఆధ్వర్యంలో ఉచిత గురుకుల కోచింగ్ సెంటర్ ప్రారంభించడం జరిగిందని వార తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ం రమాదేవి, ఉపాధ్యాయులు కల్పన, ఆనంద్, పీఈటీ వహీద్, సువర్ణ, చంద్రజ్యోతి, రాధ, నిర్మల, శివశంకర్, రత్నకుమార్, ఉమేశ్వర్‌రెడ్డి, సునిత, రవికుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురేష్, గ్రామ కమిటీ సభ్యులు మహేష్, బాలవర్ధన్, వంశీకృష్ణ, జీవన్, డెవిడ్, శంకర్, సురేష్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంచాలి

– జిల్లా విద్యాధికారి సోమిరెడ్డి



భోదన వివరాలు తెలుసుకుంటున్న డిఈవో

నవాబ్‌పేట జనవరి 3,మనం న్యూస్: జిల్లాలో చదువుతున్న విద్యార్థులకు విద్యాప్రమాణాలు పెంచాలని జిల్లా విద్య అధికారి సోమిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు భోదనాంశాలపై చర్చించి వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే పది పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థి 10గ్రేడ్ ఫలితాలు సాదిస్తే సాధించిన ఫలితాల మేరకు రూ.50వేల నగదు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల లో నెలకొన్న సమస్యల గురించి చర్చించి తెలుసుకున్నారు. విద్యార్థులకు తగిన విధంగా అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలని సూచించారు. ఫలితాలు సాధించేలా విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. అలాగే విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత కూడా ఇళ్లలో ఖాళీగా ఆటలు ఆడకుండా విద్య పట్ల శ్రద్ధ కనబర్చే విధంగా తల్లిదండ్రులు బాధ్యతగా వహించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలోని సమస్యలను పరిష్కరించే ందుకు కృషి చేయనున్నట్లు వివరించారు. విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం ఏమాత్రం కూడా వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నోడల్‌ఆఫీసర్, రజాక్, మురారి, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

నవాబ్‌పేట జనవరి 3,మనంన్యూస్: భారత మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పని చేసిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను మండల దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అప్పటి బ్రిటీష్‌ఫరిపాలనలో పూర్తిగా చదువుకు దూరంగా ఉన్న మహిళలకు, బానిసతత్వాన్ని దూరం వదిలేసి చదువుపై ఏకాగ్రత సాధించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరుగాంచిన సావిత్రిబాయి అడుగు జాడల్లో ప్రతి ఒక్క మహిళా విద్యార్థినీలు ఉండాలని వారుఅన్నారు. ప్రతి మహిళ విద్య పట్ల అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష సావిత్రి బాయి పూలే ఆశయమన్నారు. అప్పటి నుంచి మహిళలకు విద్య నేర్పించడంలో తాను ముందుండి విద్యబోధనలు చెప్పినట్లు పేర్కొన్నారు. ఇప్పటికి చాలా గ్రామాల్లో చదువుకు దూరంగా ఉన్న మహిళలు వెంటనే విద్యపట్ల అవగాహన కల్పించి వారిని మరోసావిత్రిబాయి పూలేగా గుర్తించే విధంగా సమాజంలో ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రయ్య, ఆంజనేయులు, రాజేశ్, ఆనంద్, బక్క బాలయ్య, నర్సింహులు, కృష్ణయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎంఈవో సస్పెండ్‌ను ఆపాలి

– సస్పెండ్ ఆపకపోతే దర్నాలకు, రాస్తారోకోలకు సిద్ధం

– దళిత సంఘాల నాయకులు

నవాబ్‌పేట జన వరి 3,మనం న్యూస్:గత వారంలో నవాబ్‌పేట మండల విద్యా అధికారి అనంతప్ప సస్పెండ్‌ను ఆపాలని మండల విద్యా అధికారి సోమిరెడ్డిని మండల దళిత సంఘాల నాయకులు కేజీబీవీ పాఠశాల ఆవరణలో అడు ్డకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను చులకన చేసి వారిపై సస్పెండ్ వేటువేయడం సరికాదన్నారు. జిల్లాలో అనేక సార్లు, అనేక ఉపాధ్యాయులు తప్పులు చేసినా విడిచిపెట్టి దళిత ఉద్యోగస్తుడైన ఎంఈవోపై సస్పెండ్ చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించి దళిత ఉద్యోగుడైన ఎంఈవో సస్పెండ్‌పై పూర్తిస్థాయిలో విచారించి సస్పెండ్‌ను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. లేని యడల జిల్లా వ్యాప్తంగా దర్నాలు, రాస్తారోకోలు చేయడానికి దళిత సంఘాల నాయకులు సిద్దంగా ఉన్నారని దళిత సంఘాల నాయకులు రాంచంద్రయ్య, ఆనంద్, కృష్ణయ్య , కొ త్తపల్లి కృష్ణయ్య, లింగంపల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాధికారిపై అనేక విమర్శలు ఉన్నాయని దళిత సంఘాల నా య కులు తె లిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యం

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి3,మనంన్యూస్:ఆధునిక విద్యా ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని బీసీ ఐక్య సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు బుసిరెడ్డి స్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో విద్యా ఉద్యమాన్ని ప్రారంభించింది మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే అని నమ్మిన సిద్ధాంతాలతో పూణేలో మొట్ట మొ దటి బాలికల పాఠశాలను ప్రారంభించారని ఆయన అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఆకాలంలోనే మధ్యాహ్న భోజనం ప్రారంభించారని సమాజంలోని బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, వితంతువు పునఃనిర్వహకులకు అసమాన వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన వ్యక్తి నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం పన్నంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని చెప్పారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవాబ్‌పేట జనవరి 3,మనం న్యూస్ః మండల కేంద్రంలోని స్తానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనయ్య అద్యక్షతన, పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అనుసందానం అయిన పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణకు సహకరించిన అధికారులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాద్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలంటే విలువైన సమయం కేటాయించి వాటి అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి సంతోష్‌రెడ్డి, కృష్ణయ్య, యాదయ్య, చందు, ఉపాద్యాయులు, చందునాయక్, గులాం, చంద్రశేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యపై వాడివేడిగా గ్రామసభ

పెద్దమందడి,జనవరి3,మనంన్యూస్ఃమండల కేంద్రంలోని గ్రామ పంచాయతి ఆవరణలో బుధవారం సర్పంచు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన గ్రామసభ కార్యక్రమంలో తాగునీటి సమస్యపై మహిళలు వాడివేడి నీటి సమస్యపై నిలదీశారు. వర్షకాలంలో చెరువులు నిండిన బోర్లు పుష్కలంగా నీటి సరఫరా అయిన ఒక ప్రాంతానికి మాత్రమే నీటి సరఫరా చేస్తున్నారు. మిగిలిన 3,4,5 వార్డులకు నీటి సరఫరాను నిలిపివేశారు. వెంబడే గ్రామ పంచాయతి సిబ్బంది ఈ వార్డులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.

ఘనంగా సావిత్రిబాయ్ పూలే జయంతి

పెద్దమందడి,జనవరి3,మనంన్యూస్ఃమండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్ పూలే జయంతి ఉత్సవాలను బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే స్త్రీ పురుషుల అసమానాతలను, బాల్య వివాహాలను, వితంతువులకు అవగాహన కల్పించుట, లైంగిక వేధింపుల వారిపై పోరాటం చేసి నిరాక్షరాస్యులను పోగొట్టి గొప్ప స్త్రీ మూర్తి అని ఆయన కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు వెంకటస్వామి, నర్సింహ్మా, బ్రహ్మం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీకి స్వేచ్ఛ కావాలి

– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 3,మనం న్యస్ః స్త్రీకి సమాజంలో స్వేచ్ఛ కావాలని ఎఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. సావిత్రిబాయి పూలే 127వ జయంతి సందర్భంగా జిల్లా కమిటి ఆద్వర్యంలో సావిత్రిబాయి పూలే 127వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. అరుణ పూలమాల వేసి నివాళ్ల అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు హాజరై మాట్లాడారు. మను సిద్ధాంతంలో స్త్రీలు చదువుకోవద్దని చెప్పే నీచ సిద్దాంతాన్ని వ్యతిరేకించి నిమ్న కులాల మహిళలకు చదువు నేర్పిన గొప్ప మాతృమూర్తి సావిత్రిబాయిపూలే అని, ఆమె అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అనేక పాఠశాలలు నెలకొల్పారని యావత్తు భారత మహిళ లోకానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం నాయకులు సుశీల, పద్మ, గౌషియా, పార్వతమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్ష, కార్యదర్శులు రాము, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్తల్లో మేటి సావిత్రి బాయి పూలే

- దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలు
- సావిత్రి బాయి సేవలు చారిత్రాత్మకం
- ఘనంగా జయంతి వేడుకలు
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గండోజు గంగాధర్


కల్వకుర్తిలో ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న గండోజు గంగాధర్


కల్వకుర్తిలోని బీఈడీ కళాశాలలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపల్, సిబ్బంది


కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


కల్వకుర్తిలోని బాలికల పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న డీఎస్పీ లావుడ్యా నాయక్


కల్వకుర్తిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేస్తున్న డీఎస్పీ, స్వేరోస్ సంఘం నాయకులు

కల్వకుర్తి, డిసెంబర్03, మనంన్యూస్ : దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించిన సంఘ సంస్కర్తల్లోనే మేటి సావిత్రి బాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గండోజు గంగాధర్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని మండలాల్లోని గ్రామాలతో పాటు, రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాలు, తండాల్లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తిలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గండోజు గంగాధర్ ఆద్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించిన నాటి రోజుల్లో సమాజ కట్టుబాట్లు, బ్రాహ్మణ వాద సంప్రదాయాలను, ఆదిపత్య వర్గాలను దిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయు రాలుగాపాఠశాలలను ప్రారంబించి 1848 మే 12న దేశంలో బహుజనులకు మొట్ట మొదటి పాఠశాలను ప్రారంబించిన సంస్కర్త సావిత్రి బాయి పూలే అని ఆయన పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే సంఘ సంస్కర్త, ఉపాధ్యా యురాలు, రచయిత్రి, నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరు సాగించిన వీర వనిత అని గండోజు గంగాధర్ పేర్కొన్నారు. కుల, మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నిమ్మిన సిద్దాంతాల కోసం 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంబించడం జరిగిందని గుర్తు చేశారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం తమ సామాజిక బాధ్యతగా సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలే దంపతులు జీవితం పోరాటం సాగించారని గండోజు గంగాధర్ తెలిపారు. మహారాష్ట్రలోలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామలో 1831 జనవరి 3న జన్మించిన సావిత్రబాయి పూలేది రైతు కుంటుంబమని, సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణలోని బోధన్, నాందేడ్, కొండల్‌వాడీ ప్రాంతాల్లో బందువులు ఉన్నారనేది యథార్థమని ఆయన తెలిపారు. సావిత్రి బాయికి 9 సంవత్సరాల వయస్సులో 12 ఏళ్ల జ్యోతిబాపూలే వివాహమైందని, వారికి పిల్లలు లేకపోవడంతో ఓ వితంతు కుమారుడు యశ్వాంతరావును దత్తత తీసుకోవడం జరిగిందని, జ్యోతిభాపూలే ప్రోత్సాహకంతోనే ఇంట్లోనే అక్ష రాలు నేర్చుకోని విద్యావంతులైందని గండోజు గంగాధర్ తెలిపారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటివి సమాన హక్కుగా రావాలని వారి సమస్త హక్కుల కోసం జీవితాంతం దంతపులు ఇరువురి తీవ్ర ప్రయత్నం చేశారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది మల్లేపల్లి జగన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు లక్ష్మయ్యగౌడ్, కార్యదర్శులు వెంకటేష్, నర్సింహ్మాచారి, బీసీ సంక్షేమం సంఘం నాయకులు శ్రీరాములుగౌడ్, పద్మజగదీష్, జంగయ్య యాదవ్, రాజు, విశ్వేశ్వర్, బాలరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంజుగులలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు ముత్యాల కృష్ణయ్య, బాలస్వామి, బాలగౌడ్, రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి పట్టణంలో...

కల్వకుర్తి నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలను స్వేరోస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలకు బహుమతుల ప్రధానం చేశారు. స్వేరోస్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్పీ లావుడ్యానాయక్, హెచ్‌ఎం శివకుమారి, స్వేరోస్ తాలూకా అధ్యక్షులు కూన స్కైలాబ్, మీడియా ఇంఛార్జీ నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు భీముడు, సౌత్ జోన్ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో...

కాంత్రిజ్యోతి సావిత్రిభాయి పూలే 187వ జయంతి వేడుక లను బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిసి సంక్షేమ సంఘం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, తెలంగాణ ఫేరెంట్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు మంగి విజయ్ ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగించారు. మూతికి ముంత, ముడ్డికి చీపురుతో అవమాన కర పరిస్థితులను కల్పించిన మనువాద బ్రహ్మణీయ హిందూ సంస్కృతిలో హీనంగా జీవనం కొనసాగిస్తున్న శూద్ర,అతిశూద్ర, ప్రజానికాన్ని చేరదీసి అక్షరాలను నేర్పిన చదువుల తల్లి సావిత్రిభాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. సమాజంలోని ఎన్నో ఆయా ప్రయాసాలకోర్చి అజ్ఞానామనే చీకటిని తొలగించి చీకటి బ్రతుకుల్లో వెలుగును ప్రసాదించిన మాతృమూర్తి సావిత్రిభాయిపూలే ఆశయాలను బహుజనులందరు ఐక్యంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. బిసిలైనా శూద్రులు రాజకీయ నాయకులుగా ఎదగడానికి సహరిస్తామని తెలిపారు. సమాజంలో 50 శాతానికి పైగా ఉన్న బిసిలు రాజకీయ అధికారంలోకి రాకపోవడం బాధకరమన్నారు. తక్షణమే ఈ రాష్ట్రంలో బిసిలు రాజ్యాధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ గంగనమోని కిరణ్, టిజిపిఏ ప్రచారకార్యదర్శి సత్యశీలాసాగర్,పాత్రికేయులు మొల్గర మహేందర్, బిసి నాయకులు తిరుపతయ్య, బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు అల్లోజీ,బిసి సంఘం నాయకులు నిరంజన్ యాదవ్, ఎమ్మార్పీఎస్‌నాయకులు కరిగళ్ళ దశరథం, బహుజన సంఘాల నాయకులు మంగి అంజి, బిసి సంఘం నాయకులు క్యాసాని శాంతయ్య, పానుగంటి రాములు తదితరులు పాల్గొన్నారు. బిజినేపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో స్వెరోస్, దళితశక్తి ప్రోగామ్ ఫెరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంత్రిజ్యోతి సావిత్రిభాయి పూలే జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎస్సై ప్రదీప్‌కుమార్ హజరై ప్రసంగించారు. ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంచందర్, మౌలాలీ, భీమ్‌రావు, రాములు, సత్యశీలా సాగర్, నిరంజన్‌యాదవ్, డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలలో మాట్లాడుతున్న బిజినపల్లి ఎస్సై

కోడేరులో...


సావిత్రిభాయిపూలే జయంతికి పూలమాల నివాళులర్పిస్తున్న అంబేద్కర్ యువసేనా మండలాధ్యక్షులు ఆది సోమనాథ్

కోడేరు మండల కేంద్రంలోని అంబేద్కర్ యువసేనా ఆదిసోమనాథ్ ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే 187వ జ న్మదిన వేడుకలను బుధవారం రోజు బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్బంగా అంబేద్కర్ యువసేనా మండలాధ్యక్షులు ఆది సోమనాథ్ మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకుంటే భర్తలు చనిపోతారనే మూఢనమ్మకాన్ని ప్రారదోరాలంటే విద్య అవసరమని సావిత్రిభాయి పూలే ప్రగాఢంగా నమ్మిందన్నారు. ఈరోజు దేశంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తారంటే దానికి సావిత్రి భాయిపూలే ఆదర్శమన్నారు. ఇంతటి గొప్ప మహనీయురాలి జయంతి రోజు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి, ప్రభుత్వపరంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా సమాత పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్, టీమాస్ జిల్లా స్టీరింగ్‌కమిటి నాయకులు శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి, జెడ్పీహెచ్ఎస్ మహిళా టీచర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అంబేద్కర్ యువసేనా నాయకులు ఆదిశరత్‌బాబు,వేములపల్లి మల్లేష్, మిద్దె బాలనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యావిప్లవ ధృవతార క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే

- బ్రాహ్మణ బందీకాన నుండి అక్షరానికి విముక్తిని ఇచ్చిన వీరవనిత
- ప్రథమ భారతీయ ఉపాధ్యాయినికి జనం జేజేలు
- చదువులతల్లి సావిత్రిబాయి పూలే వీర యోధురాలంటూ బహుజనుల ఉద్ఘటన

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి03, మనంన్యూస్: భారత బహుజన సమాజంలో సమాజంతో పాటు అన్ని వర్గాల స్త్రీలు ఓనమాలు కూడా దిద్దలేని అజ్ఞానం, మూఢనమ్మకాలు, రాజమేలుతూ బడుగు, బలహీన ప్రజలు అంధకార దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటు న్న సంధర్భంలో అగ్రకుల మనువాద బ్రహ్మణీయ బందీకానలో బందించబడిన అక్షరానికి విముక్తి కల్గించి సమాజ పరం చేసిన సామాజిక చైతన్యమూర్తి, భారత సామాజిక విప్లవ కారిణి కాంత్రి జ్యోతి సావిత్రిభాయి పూలే అని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొప్పుల రమేష్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవరపాగ ప్రభాకర్‌లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సావిత్రిభాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజం సామాజిక మార్పులో చరిత్రకన్న వైతాలిక, వివక్ష,హింసల చీకటి పొరలను చీల్చడానికి పొడిచిన తొలిపొద్దని సావిత్రిభాయి సేవలను కొనియాడారు. విద్యావిప్లవ ధృవతారాల బహుజనులకు దారి దీపమై అంటరాని ప్రజలకు అక్షరాని అందించిన చదువుల తల్లి సావిత్రిభాయి అన్నారు. అక్షర యోధురాలు మనుస్మృతి సంరక్షులకు శాంతియుత దిక్కార సేనానిగా ప్రతిసవాల్ విసిరిన వీర యోధురాలన్నారు. కుల, వర్గ భారత సమాజంలో కొత్త విద్యా విప్లవాన్ని నడిపించి హేతువాద, మానవత అక్షరాలను దిద్దించిన పంతులమ్మ అన్నారు. ఆమె ఉద్యమ గంభీరత్వం ముందు సముద్రమే చిన్నబోయిందని తెలిపారు. సావిత్రిభాయి పూలే మహోన్నత ఆశయానికి ఆకాశమే జై కొడుతుందని, అందుకే ఆమె జ్ఞానం ఈ సమాజానికి అందించి జ్ఞాన సమాజంగా తీర్చి దిద్దినందుకు నేడు చదువుల పండుగగా ఆమె జన్మదినాన్ని జరుపుకుంటున్నామన్నారు. మహరాష్ట్రలోని సతార జిల్లాలో 1831 జనవరి 03న సావిత్రిభాయి జన్మించారన్నారు. 9 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడే మహత్మజ్యోతిరావు పూలేను వివాహం చేసుకొని అతని ధర్మపత్నిగా శూద్ర, అతిశూద్రులకు అక్షరాలను అందిస్తూ ఈ దేశంలో మొట్టమొదటి సారిగా 51 పాఠశాలలను ప్రారంభించి, నడిపించిన ఘనత వారిదన్నారు. సమాజ మార్పునకు కదం తొక్కే మానవ సైన్యానికి ఆమె ఊపిరి ఊదరన్నారు. మహత్మజ్యోతిరావుపూలే, సావిత్రిభాయి పూలే ఆశయాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ,క్రైస్తవ, ముస్లీం మహిళలు కొనసాగించాలని రేపటి తరానికి సాంఘీక విప్లవ కారిణి సావిత్రిభాయి పూలే గొప్ప జీవితాన్ని అందించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడి కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జానయ్య, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు కూరకుల శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ సుబాన్, ప్రచారకార్యదర్శి ఎండీ జాఫర్, బాలకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గూటవిజయ్, నాయకులు శ్రీరామ్, రవికుమార్, చంద్రసిదార్థ తదితరులు పాల్గొన్నారు.


సావిత్రిభాయి పూలేకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టిడిపి శ్రేణులు

తెలంగాణ యువత ఆగ్రహ జ్వాలలో కేసీఆర్ మాడిపోవడం ఖాయం

- 2 లక్షల ఉద్యోగాల ప్రకటనపై వెంటనే తేల్చాలని పోస్టుకార్డు ఉద్యమం
- కల్వకుర్తి నుంచి 14 నియోజకవర్గాల్లో పర్యటన
- ఓయూ జేఏసీ చైర్మన్ కల్వకుర్తి ఆంజనేయులు


కల్వకుర్తిలోని పాలమూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కల్వకుర్తి ఆంజనేయులు, సదానందంగౌడ్


కల్వకుర్తిలో మాట్లాడుతున్న ఓయూ జేఏసీ చైర్మన్ కల్వకుర్తి ఆంజనేయులు

కల్వకుర్తి, జనవరి03, మనంన్యూస్ : దశాబ్దాల పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఆత్మ బలిదానాలతోనైనా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కల సాకారం అవుతుందనే ఉద్దేశ్యంతో వందల మంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకోవడంతో తెలంగాణ రాష్ట్రం సిద్దించిందని ఓయూ జేఏసీ చైర్మన్ కల్వకుర్తి ఆంజనేయులు అన్నారు. అయితే ఉద్యమ సమయంలో, ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం రోజుకో మాట చెబుతూ యావత్తు తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని ఆంజనేయులు విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని, తమ కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని తెలంగాణ యువత ప్రగాడంగా విశ్వసించారని అయితే యువత ఆకాంక్షలను అబాసు పాలు చేస్తూ కేసీఆర్ దుర్మార్గమపు పాలన సాగిస్తున్నారని ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ఆద్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని పాలమూర్ చౌరస్తాలో నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థి నిరుద్యోగులతో సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డు ద్వారా నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తుందని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న కేసీఆర్ తమ కుటుంబంలోనే నాలుగు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉద్యోగ కల్పనపై ఇప్పటికీ అసెంబ్లీలో సమగ్ర చర్చ జరుగలేదని ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం రాష్టంలో నిరుద్యోగులు ఆత్మబలిదానాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏంటనే కల్వకుర్తి ఆంజనేయులు పేర్కొన్నారు. యావత్తు తెలంగాణ ప్రజల సంక్షేమం, ఉద్యోగాల కోసం పోరాటం చేస్తున్న ప్రొఫెసర్ కోదండరాంకు సీఎం కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం ఉదృతంగా కొనసాగుతున్న సమయంలో అనంతరం రాష్ట్ర ఏర్పాటు అంశం ఓ కొలిక్కి వస్తున్న సమయంలోనూ రాష్ట్ర ఏర్పాటుకు అడ్డుపడ్డ పవన్‌కళ్యాణ్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వడంలో సీఎం కేసీఆర్ రాజకీయ నాటకాలకు నిదర్శనం అన్నారు. దీంతో ఉద్యమకారులు, నిరుద్యోగులు, యావత్తు తెలంగాణ ప్రజలను అవమానించడమేనని తెలిపారు. ఉద్యమాల గడ్డ అయిన కల్వకుర్తి నుంచి పోస్టుకార్డు ఉద్యమం ప్రారంబించడం జరిగిందని, ఉమ్మడి పాలమూర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ ఉమ్మడి పాలమూర్ జిల్లా చైర్మన్ దానం హరిబాబు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పున్న దినేష్, వెంకటేష్, ఐనోలు వెంకటేష్, మల్లేష్, దివాకర్, మధు, పవన్, రమేష్, శివరాజ్, చిరంజీవి, కిశోర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


కల్వకుర్తిలో విద్యార్థులతో కలిసి పోస్టు కార్డుల ప్రదర్శన నిర్వహిస్తున్న ఆంజనేయులు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే ఎస్.ఎ సంపత్ కుమార్


కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

అలంపూర్, జనవరి 03, మనం. న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎస్.ఎ సంపత్ కుమార్ తెలిపారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని అలాంటి వారికి అధికారులు సహకరించి న్యాయం చేయాలని సూచించారు. మొత్తం 11 మంది లబ్ధిదారులకు షాదిముబారక్ 7, కళ్యాణలక్ష్మి 4 చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో అలంపూర్ 7, భీమవరం 2, క్యాతూర్ 2 లబ్ధిదారులు ఉన్నట్లు తహసీల్దార్ డి. లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సదానందమూర్తి, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆర్ఐ రవిప్రకాష్, వీఆర్వో భానుమూర్తి, కాంగ్రెస్ నాయకులు అడ్డాకుల రాము, రుక్కుద్దీన్, ఇంతియాజ్, రామకృష్ణ, నాగభూషణం, దుబ్బ వెంకటేశ్వర్లు, నర్సింహ్మా, శివ, పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

సర్వంచు పి. జయరాముడు

రిటైర్డ్ హెచ్‌ఎం ప్రేమమ్మకు సన్మానం

ఘనంగా సావత్రిబాయి 187వ. జయంతి

అలంపూర్, జనవరి 03, మనం. న్యూస్ : మహి ళా లోకానికి అక్షరాల వెలుగులు నింపిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని సర్పంచు పి. జయరాముడు, రిటైర్డ్ హెచ్‌ఎం ఆర్. ప్రేమమ్మలు పేర్కొన్నారు. పట్టణంలోని సంతోషన్ నగర్‌లో స్వేరో, ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో సావిత్రిబాయి పూలే 187వ. జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. ఆ నాడే ఆడ పిల్లల చదువు కోసం ఆరాట పడారని, ఆగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ప్రశ్నించే జ్యోతిరావు పూలే ద్వారా చైతన్యం పొందారని తెలిపారు. నాటి బ్రిటీష్ ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మన్ననలు అందుకున్నారని గుర్తు చేశారు. బాధ్యత గల సామాజిక కార్యకర్తగా అనునిత్యం శ్రమించారని కొనియాడారు. 1831 జనవరి 3న. మహారాష్ట్రలోని సతార్ జిల్లా కందాల తాలూకా నైజాం గ్రామంలోని అట్టడుగు కులంలో జన్మించినట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల కోసం చరమాంకం వరకు అలుపెరగని పయణం సాగించారని పేర్కొన్నారు. అనంతరం రిటైర్డ్ ప్రధానోపాధ్యా యురాలు ఆర్. ప్రేమమ్మను సన్మానించారు. కార్యక్రమంలో ఆదర్శ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డి. రమేష్, ఎ. వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు పి. జానయ్య, సిపిఎం నాయకులు ఆర్. దేవదాసు, నోడల్ ప్రేరక్ కె. సామేలు, స్వేరో సభ్యులు ఆర్.రమేష్, సునీల్, సుబ్బన్న, కె. బాలరాజు, కె. బాబు, అశోక్, శ్యాలన్న, కాలనీ మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.


రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.ఎస్. ప్రేమమ్మను సన్మానిస్తున్న సర్పంచు, సభ్యులు

ప్రైవేట్ పాఠశాలల్లో
చిన్నంబావికి గుర్తింపు

చిన్నంబావి,జనవరి3,మనంన్యూస్: మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్‌లోని వివేకానంద కాన్సెప్ట్ స్కూల్, కేడీఆర్ స్కూల్ బెక్కెం గ్రామంలో శారద విద్యానిలయం పాఠశాలలకు వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆచారి సమక్షంలో ఉమ్మడి వీపనగండ్ల మండలంలోని చిన్నంబావి మండలానికి సంబంధించిన ఎన్నికగావించారు. కమిటీలోని గౌరవ అధ్యక్షులుగా కేడీఆర్ స్కూల్ విశ్వనాథం, అధ్యక్షులుగా వివేకానంద లింగస్వామి, ప్రధాన కార్యద ర్శిగా శారధ రవీందర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఎన్నిక గూర్చి విద్యార్థు లు తల్లిదండ్రులు ఆయా స్కూల్స్ పరిధిలోని హర్షం వ్యక్తం చేశారు.

భద్రత లేని జీవితాలు
హమాలీ కార్మికులు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్

వనపర్తి రూరల్,జనవరి3,మనంన్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ఎగుమతి దిగుమతి విభాగాలలో ప్రభుత్వ, ప్రయివేట్ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 8లక్షలకుపైగా హమాలీ కార్మికులు ఉన్నారని సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి, మండల కార్యదర్శులు మండ్లరాజు, పుట్ట ఆంజనేయులు, బాలయ్యలు హమాలి కార్మికుల సమావేశంలో పాల్గొన్నారు. హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా గీత, బీడి కార్మికుల మాదిరిగానే అర్హులైన ప్రతి హమాలి కార్మికుడికి రూ.3వేల పింఛన్ వర్తింపజేయడంతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంజూరు చేయించి వీరితో పాటు మరిన్ని పథకాలు వర్తించే విధంగా హమాలి కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయా లని కోరారు. ప్రభుత్వ భీమా కింద రూ.10లక్షలు, ఇఎస్ఐ, హెల్త్‌కా ర్డులు పంపిణీ చేయడంతో పాటు సమాన పనికి సమాన వేత నం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హమాలి కార్మిక కష్టజీవులకు భద్రత లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలకై కాంట్రాక్టు వ్యవస్థ రద్దుకై పోరాడాలని కోరారు. వేతన చట్టాన్ని అమలు పరిచే వరకు పోరాటాలు చేద్దామని తెలిపారు.



ఇంగ్లీష్‌ను చిన్నతనంలోనే పిల్లలకు నేర్పించాలి

- రాష్ట్రంలో మొట్టమొదటి ఇంగ్లీష్‌మీడియం అంగన్‌వాడీ సెంటర్

- జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 3,మనం న్యూస్:

మహబూబ్‌నగర్ పట్టణంలోని దొడ్లోనిపల్లి తాండ, కొయనగర్ 1 అంగన్‌వాడి కేంద్రాలలో నూతనంగా ఇంగ్లీషు మీడియం ప్రారంభోత్సవాన్ని జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌లు కలిసి ప్రారంభించారు. బుధవారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో దొడ్లోనిపల్లి తాండ, కొయనగర్ 1 అంగన్‌వాడీ కేంద్రాలలో ఇంగ్లీషు మీడియం జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ పిల్లలు చందు, బాలు అనే చిన్నారులు పుష్పగుచ్చం ఇచ్చారు. ఈ సందర్భంగా పిల్లలు వారు నేర్చుకున్న ఇంగ్లీషు పోయమ్స్,నేమ్స్ అంగన్‌వాడీ టీచర్ నేర్పిన వివిధ అంశాలను పిల్లలు కలెక్టర్, శాసన సభ్యులు ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడ జరగని విధంగా మహబూబ్‌నగర్‌లో మొదలు పెట్టడం జరిగిందని, ఇంగ్లీషు మీడియంను చిన్నతనం నుండే పిల్లలకు నేర్పించినట్లయితే వారికి తొందరలోనే ఇంగ్లీషులో సులభతరంగా మాట్లాడటానికి ఈ అంగన్‌వాడీలో చెప్పిన అంశాలు వారికి ఉపయోగపడుతాయని వారు అన్నారు. 125 మంది అంగన్‌వాడీ టీచర్లకు శిక్షశ్రీ ద్వారా శిక్షణ 20రోజుల పాటు ఇపిచడం జరిగిందని, ఆ శిక్షణలో ప్రతి నెలకు ఒక రోజు శిక్షణను ఏర్పాటు చేస్తామని, అంగన్‌వాడీకి వచ్చే నిరుపేద కుటుంబాల నుండి వచ్చే వారు ఉన్నందున వారి పిల్లలు ఇంగ్లీషు మీడియం చదివించాలనేకోరికను నిజం చేయుటకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అంగన్‌వాడీకి వచ్చే పిల్లలకు యూనిఫాం, ప్లేట్లు, గ్లాసులు, సెంటర్‌కు కావలసిన వివిధ రకాల వస్తువులు సమకూర్చడం జరిగింది. పిల్లలకు ప్రతి రోజు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని, విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, ఇది తెలంగాణ రాష్ట్రంలోనే మన దగ్గర మొట్టమొదటి ఇంగ్లీషు మీడియం అంగన్‌వాడీ కేంద్రమని వారుఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి శంకరచారి, వార్డు కౌన్సిలర్ జంగమ్మ, సిడిపివో రేనుకదేవి, సూపర్‌వైజర్ నీలిమా, అంగన్‌వాడీ టీచర్లు రంజిని, అమృత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంగ్లీష్‌మీడియం అంగన్‌వాడీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే



చిన్నారులతో కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

లింగాల, జనవరి03, మనంన్యూస్: ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపిడిఓ వెంకటప్రసాద్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని మాడాపూర్ గ్రామంలో మరుగుదొడ్లను నిర్మించుకున్న లబ్దిదారులకురూ. 12 వేల చెక్కులను అందజేశారు. నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి రూ.12వేలను అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో రోడ్ల వెంట బహిర్భూములకు, బహిరంగ మలవిసర్జనకు ఎవ్వరు కూడా వెళ్ళకూడదని గ్రామంలో తీర్మాణించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రాజశేఖర్‌రావు, ఏపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



మాడాపూర్ గ్రామంలో లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎంపిడిఓ వెంకటప్రసాద్

అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించిన ఎంపీడీవో



శుభ్రంగా లేని భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో నర్సింగరావు



పిల్లలకు పౌష్టికాహారం గురించి వివరిస్తున్న ఎంపిడివో

అడ్డాకల్ జనవరి 3,మనం న్యూస్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను ఎంపిడివో నర్సింగరావు బుధవారం తనిఖీ నిర్వహించారు. అంగన్‌వాడీ సెంటర్ చుట్టు చె త్తాచెదారం ఉండడంతో వాటిని వెంటనే శుభ్రపర్చాలని స్థానిక సర్పంచ్ రఘు, పంచాయతీ కార్యదర్శి జయవర్ధన్‌రెడ్డికి సూచించారు. అంగన్‌వాడీ సెంటర్లలో నీటి సౌకర్యం లేనందున నీటి సౌకర్యం పిల్లలకు బాత్‌రూంలు వంటి సౌకర్యాలు లేవని అట్టి సౌకర్యాలు కల్పించాలని ఎంపిడివో వివరించారు. వాటిని పరిశుభ్రం చేస్తామని సర్పంచ్, కార్యదర్శి హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యుత్ సౌకర్యం కూడా కల్పింస్తామన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్న విషయం అంగన్‌వాడీలను అడిగి ఎంత మంది పిల్లలు వస్తున్నారని ఆరా తీశారు. విద్యార్థులకు అంగన్‌వాడీ సెంటర్‌కు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా మా దృష్టికి గాని, సర్పంచ్, కార్యదర్శికి తేవాలని సూచించారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు పిల్లలకు జంకానాలు, ఆట వస్తువులు జ్ఞానానికి సంబంధించిన బొమ్మలు వీటి సౌకర్యం అంగన్‌వాడీ భవనం కొత్తది కావడంతో లేవని ఎంపిడివో నర్సింగరావుకు వివరించారు. ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్, కార్యదర్శి జనవరి 26స్వాతంత్ర దినోత్సవానికి ఎలాంటి పనులు ఉన్నా పరిశుభ్రం చేయించి జనవరి 26వరకు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.

ఫెన్సింగ్ సెలెక్షన్ ట్రయల్స్

హైదరాబాద్: అండర్-20 పురుషులు, మహిళల జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే జట్టు ఎంపిక కోసం తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తోంది. సెలెక్షన్ ట్రయల్స్ గురు, శుక్రవారాల్లో (2018 జనవరి 4, 5 తేదీల్లో) రంగారెడ్డి జిల్లా షామీర్‌పేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈ సెలెక్షన్ ట్రయల్స్ జరగనున్నాయి. ఆసక్తిగల ప్లేయర్స్ ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఉదయం 9 గంటలకు సాట్స్ ఫెన్సింగ్ కోచ్ డి. భవాని ప్రసాద్‌కు (సెల్ నంబర్ 90419 80699) రిపోర్ట్ చేయాలి. పైన చెప్పిన ఫెన్సింగ్ పోటీలు ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు బెంగళూరులో జరగనున్నాయి.



స్పోర్ట్స్ రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బుధవారం ఎల్‌బీ స్టేడియంలోని తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ భవన్‌లో క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రంగారావ్, కార్యదర్శి ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ తదితరులు ఉన్నారు.

అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం

దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్: సమాజ అభ్యున్నతికి కీలకమైన విద్య, సామాజిక అభివృద్ధి మొదలైన అంశాల మెరుగుకోసం పరితపించే నూతన పట్టభద్రులు మరియు కొన్ని సంవత్సరాల వృత్తి నైపుణ్యాల అనుభవాన్ని కలిగిన పట్టభద్రులను అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం తన రెండుసంవత్సరాల పూర్తి కాల వ్యవధి కలిగిన (ఎంఏ. విద్య, ఎంఏ. సామాజిక అభివృద్ధి, ఎంఏ పౌర విధానాలు (ప్రభుత్వ పాలన) మరియు ఒక సంవత్సరం పూర్తి కాల వ్యవధి కలిగిన (ఎల్ఎల్ఎం, సామాజిక అభివృద్ధి మరియు న్యాయశాస్త్రం) కోర్సులకై దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. భారతదేశంలో విద్య మరియు సామాజిక అంశాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా సమర్థవంతమైన, అంకిత భావం కలిగిన అధినాయకులను తయారుచేయడమే ఈ కోర్సుల ఉద్దేశం. విశ్వవిద్యాలయం యొక్క విలక్షణమైన మరి యు ప్రత్యేకమైన అభ్యసనానుభావాల ద్వారా మీరు ఎంచు కొన్న కోర్స్ పాఠ్యప్రణాళిక సమగ్ర అవగాననను ఏర్పరుస్తు ంది. దాదాపు 100 కంటే ఎక్కువగా ఇంటర్ డిసిప్లినరీ మరి యు ఇతివృత్త ప్రాతిపాదికన ఐచ్చికాంశాలు, అన్నిటికీ మించి మీ కోర్సుని మీరే నిర్మించుకోగల అవకాశం ఇండిపెండెంట్ స్టడీ ద్వారా లభిస్తుంది. పలు మార్లు నిర్వహించే పర్యట నలు, క్షేత్ర స్థాయిలో పరిశోధనలు, శిక్షణా అవకాశాలను కల్పించడం, స్వతంత్రంగా ప్రాజెక్టు పనులను ప్రోత్సహిం చడం లాంటి ప్రయోగాలతో సమ్మిళితం చేసిన అభ్యసనాను భావాలను ప్రతివారం అందిస్తారు. ఇవే కాకు ండా కళలు, సంగీతం, సినిమా, సాహిత్యం మొదలగు అంశా ల్లో అను బంధ కోర్సులు ఉంటాయి. అలాగే కార్యశాల (వర్క్ షాప్) సమావేశాలు, నిపుణులతో ఉపన్యాసాలు మొదలగు కార్య క్రమాల ద్వారా కూడా ఒక విలక్షణమైన అభ్యసనా అవకాశా లను కల్పిస్తారు. తల్లిదండ్రుల ఆదాయం, కులం మరియు లింగభేదం ఆధారంగా బడుగు మరియు అణ గారిన వర్గాల నుండి వచ్చే విద్యార్థులకు బాసటగా నిలవ డానికి ఈ విశ్వ విద్యాలయం తగినంత నిబద్ధతను కలిగి ఉంది. అవసరమైన వారికి పూర్తిగా లేదా పాక్షికంగా ఉపకార వేతనాలను అందించి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుంది.

శారా ఖాన్‌కు శాట్స్ చైర్మన్ అభినందన



హైదరాబాద్: ఇండియా తైక్వాండో ఫెడరేషన్ వారి అధ్వర్యంలో డిసెంబర్ 29 నుండి 31 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బిలాస్పూర్ పట్టణంలో నిర్వహించిన 37వ నేషనల్ జూనియర్స్ తైక్వాండో చాంపియన్‌షిప్-2017లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కుమారి మసీరా శారా ఖాన్ (15 సంవత్సరాలు) స్వర్ణ పతకం గెలిచింది. ఈ చాంపియన్‌షిప్‌లో తొలిసారి తెలంగాణ రాష్ట్రం నుండి 63 - 68 కిలోల విభాగంలో ఆమె ప్రాతినిథ్యం వహించింది. గురువారం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డిని శారా ఖాన్ చైర్మన్ కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా కుమారి మసీరా శారా ఖాన్‌ను వారు అభినందించి ఘనంగా సన్మానించారు. త్వరలో జరగబోయే అంతర్జాతీయ తైక్వాండో పోటీలలో శారా ఖాన్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించబోతోంది.



మరోవైపు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి అధ్వర్యంలో డిసెంబర్ 20 నుండి 25 వరకు తెలంగాణ రాష్ట్రం, నల్గొండ పట్టణంలో నిర్వహించిన 63 వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో చాంపియన్‌షిప్-2017లో రాష్ట్ర తైక్వాండో జట్టు ఆటగాళ్లు వివిధ విభాగాల్లో 3 వెండి, 5 కాంస్య పతకాలు సాధించారు. గురువారం ఈ బృందం కూడా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డిని చైర్మన్ కార్యాలయంలో తమ పతకాలతో కలిశారు. వీరిని కూడా శాట్స్ చైర్మన్, ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు.

ఈ సందర్భంగా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ తైక్వాండో క్రీడ వల్ల కేవలం శరీర సామర్థ్యం, సెల్ఫ్ డిఫెన్సు మాత్రమే కాక మనిషికి మానసిక ఉల్లాసం కూడా పెరిగి పట్టుదల, పోరాట పటిమలు కూడా చేకూరుతాయని తద్వారా నాయకత్వ లక్షణాలు, సేవా గుణాలు అలవడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు యం. శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 09, 10, 11 తేదిలలో గచ్చిబౌలి స్టేడియంలో, జాతీయ స్థాయి సీఎం కప్ ఓపెన్ ఇన్విటేషన్ టోర్నమెంట్ నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. మరియు ఈ టోర్నమెంట్లో పలు రాష్ట్రాల నుండి 2000 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. రంగారావు, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు యం.శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, కే. సరోత్తం, ఉమ్మడి కార్యదర్శి, డి.గణేష్, కోచ్ సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

63 వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో చాంపియన్‌షిప్-2017 లో పతకాలు సాధించిన క్రీడాకారులు.

1) నందిశ్వర్ - 21-23 కిలోల విభాగం - వెండి పతకం.
2) హన్షిక సింగ్ - 24-26 కిలోల విభాగం -వెండి పతకం.
3) హిమాన్షు - +50 కిలోల విభాగం - వెండి పతకం.
4) శివ్ క్రిష్ - 25-27 కిలోల విభాగం - కాంస్య పతకం.
5) నైనా బాల్ - 18-20 కిలోల విభాగం - కాంస్య పతకం.
6) యస్.రమ్య - 22-24 కిలోల విభాగం - కాంస్య పతకం.
7) త్రిలోక్ - 32-35 కిలోల విభాగం - కాంస్య పతకం.
8) అక్షిత్ - 36-38 కిలోల విభాగం - కాంస్య పతకం.
9) సంతోష్ - -18 కిలోల విభాగం - కాంస్య పతకం.



తెలంగాణ జట్లకు రజతం

జాతీయ జూనియర్ ఫిస్ట్ బాల్ చాంపియన్‌షిప్

హైదరాబాద్: జాతీయ జూనియర్ ఫిస్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు చెందిన బాలబాలికల జట్లు రజత పతకాన్ని కైవసం చేసుకున్నాయి. బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో తెలంగాణ బాలుర జట్టు 5-11, 9-11తో తమిళనాడు చేతిలో, బాలికల జట్టు 7-11, 11-9, 8-11తో హిమాచల్‌ప్రదేశ్ జట్టు చేతిలో ఓటమిపాలయ్యాయి. టీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వేణుగోపాల చారి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిస్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కరమ్‌సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ పోటీలు డిసెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు జరిగాయి.



విన్‌షూర్‌ను ప్రవేశపెట్టిన అపోలో మ్యూనిచ్

హైదరాబాద్: కష్టమర్లకు మరింత విలువతో కూడిన సేవలు అందించడంలో భాగంగా అపోలో మ్యూనిచ్ హెల్త్ ఇన్సూరెన్స్ విప్లవాత్మక హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్ 'హెల్త్ వాలెట్'ను ప్రవేశపెట్టడం ద్వారా 'విన్‌షూర్' నూతన విభాగాన్ని సృష్టించింది. డబ్బుకు విలువ, సౌలభ్యం, గొప్ప సేవలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానంగా ఈ ఉత్పాదన రూపుదిద్దుకుంది. సాధారణ ఆరోగ్య బీమా పాలసీలు అందించని హాస్పిటలైజేషన్ మరియు ఓపీడీ వ్యయాలను ఇది కవర్ చేస్తుంది. అంతేగాకుండా పాలసీని తదుపరి సంవత్సరాల్లో కొనసాగించడాన్ని అందుబాటులో ఉంచుతుంది. కంపెనీ ప్రచారకర్తగా బాలీవుడ్ సెలెబ్రెటీ ఫర్హాన్ అఖ్తర్‌ను ప్రకటించడం విశేషం.

అక్రమంగా గోదాంములో 2094 పత్తి విత్తానాల ప్యాకెట్లు

విటివిలువ 16లక్షల 93వేలు స్వాధినం చేసుకున్న పత్తి ప్యాకెట్లు దాడులు నిర్వహించి పట్టుకున్న వ్యవసాయ అధికారులు



ఆక్రమంగా నిల్వఉంచిన పత్తి ప్యాకెట్లను పట్టుకున్న అధికారులు

ఇటిక్యాల జనవరి 3 మనం న్యూస్: మండల పరిధిలోని వేముల గ్రామ సమీపంలో గల ఇమేజ్ క్రాప్ లిమిటేడ్ గోదాములో అనుమతులు లేకుండా అక్రమంగా నిలువ ఉంచిన 2094 పత్తివిత్తనాల ప్యాకేట్లను బుదవారం గద్వాల జిల్లా వ్యవసాయ అదికారి గోవింద్ నాయక్ ఆద్వర్యంలో దాడులు నిర్వహించి ఆక్రమ పత్తి విత్తనాల ప్యాకేట్లను పట్టుకున్నారు.విటి విలువ సుమారు 16లక్షల 93వేల45రూపాయల విలువ ఉంటుందని అధికారులు తేలిపారు. అనుమతులు లేకుండా గోదాములో అంజనేయులు అనే వ్యక్తి పత్తి విత్తనాల ప్యాకెట్లు నిలువఉంచుకోవడంతో తనిఖీలో భాగంగా బయటపడినట్లు మండల వ్యవసాయ అదికారి ఆయూబ్ వివరించారు. పత్తి ప్యాకేట్లను సీజ్ చేసి పంచనామ నిర్వహించి జిల్లా ఉన్నాదికారులకు నివేదిక అందజేస్తున్నట్లు వారు తేలిపారు. మంగళవారం నాడు గద్వాల జిల్లా కేంద్రంలో వ్యవసాయ అదికారులు మేరుపు దాడులు నిర్వహించి ఆక్రమంగా అనుమతులు లేకుండా గోదాములో నిలువ ఉంచుకున్న పత్తి ప్యాకేట్లను పట్టుకోగా విటివిలువ 7 కోట్ల విలువ ఉన్నట్లు అదికారులు తేల్చిన విషయంతేలిసిందే. సంబందిత వ్యక్తిని కార్యాలయంలో సంప్రదించి వివరణ ఇచ్చుకోవాలని అదేశించారు. ఈ దాడులలో వ్యవసాయ శాఖ ఎడి కాద్రి, ఏఒఆయూబ్, టేక్నికాల్ అదికారి జానార్ధన్, తదితరులు పాల్గోన్నారు.

టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పులే జయంతి

చిన్నంబావి, జనవరి 3 ,మనంన్యూస్: సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా సంఘ సంస్కరణ జ్యోతిభాయిపూలే అని అన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలకు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిషలు శ్రమించిన మహిళాఅన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ వంగమోహన్‌గౌడ్, కౌన్సిలర్లు ఎలిమె సత్యం, లక్ష్మమ్మ, పద్మమ్మ, రేణుక, హబీబ్, తిమ్మాజిపేట ఎంపిపి తారాసింగ్, తాడూరు ఎంపిపి సునిత, నాయకులు గౌస్, భాస్కర్‌గౌడ్, తిరుమల్‌యాదవ్, భాగ్యమ్మ, సంధ్యారాణి, శివకుమార్, రామస్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి పాలమూరు రాము, సంతు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎస్ఆర్‌డబ్ల్యూలపైన వేకుల ఫౌండేషన్ అవగాహన సదస్సు

చిన్నంబావి, జనవరి3 ,మనంన్యూస్: మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. వేకుల ఫౌండేషన్ సైకాలజిస్టు శ్రీనివాసులు విద్యార్థులకు చదువుపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్‌డబ్ల్యూడబ్ల్యూ పైన విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలపై ఎలా అవగాహన పెట్టి వినాలో క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు శ్రద్దగా అవగాహనకు లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిబ్బంది శరత్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



కెజిబివి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



పట్టణంలో సావిత్రిబాయి జయంతిని నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అయిజ, జనవరి 03, మనం. న్యూస్ : భారత దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 183వ. జయంతిని కొత్తబస్టాండ్ కూడలిలో ప్రజా సంఘాల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మనధువాధ సంస్కృతి, వర్గ, కుల వ్యవస్థలను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు మాత్రమే విద్యను, ఆస్తిని, అధికారాన్ని ఇచ్చే విధానాన్ని రూపొందించి వేలాది సంవత్సరాలుగా ఇత రులకు విద్యను లేకుండా చేశారని, అన్ని వర్గాలతోపాటు మహిళలకు విద్య అవసరం అని భావించి ఆమె భర్త మహాత్మా జ్యోతిరావు పూలే సహకారంతో ఎన్నో అవమానాలను ఎదుర్కొని, అగ్రవర్ణాలకు ఎదిరించి ప్రధానోపాధ్యాయురాలై ఎంతో మంది మహిళలకు విద్యను అందించారని కొనియాడారు. ఆ నాటి నుండి నేటి వరకు మహిళలకు, బహుజనుల కోసం జీవితాంతం శ్రమించి విద్యను నేర్పించిన ఆమె పుట్టిన రోజును మహిళా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే, మహాత్మా జ్యోతిరావుపూలేను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని యువతకు సూచించారు. అలాగే కెజిబివి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు సావిత్రిబాయి పూలే జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బిఎండి రాష్ట్ర అధ్యక్షులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మధుసూదన్‌రెడ్డి, అందిరి యాకోబు, పౌర హక్కుల సంఘం నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు నర్సింహులు, కెవిపిఎస్ శేఖర్‌బాబు, రైతు సంఘాల నాయకులు నర్సింహులు, బల్ల బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దూరం

గ్రామ జ్యోతి కార్యక్రమంలో లోకాదళ్ సభ్యురాలు నాగలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న నాగలక్ష్మి

అడ్డాకల్ జనవరి 3,మనం న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు ధరిచేరవని లోకాదళ్ సభ్యురాలు నాగలక్ష్మి అన్నారు. బుధవారం అడ్డాకల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామజ్యోతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. గ్రామం ఏడు కమిటీలతో పరిశుభ్రత గురించి 7అంశాలపై కమిటీలకు ఆమె వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో మరుగుదొడ్లు ఎన్ని అవసరం ఉన్నాయి , ఎంత మంది మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. ఇంకా పూర్తి కానివిఎన్ని ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జయవర్ధన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పాడిచెత్త, గురించి వివరిస్తూ డంపింగ్‌యార్డులలో చెత్తను వేయాలని మరుగుకాల్వలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడంతో రోగాల భారిన పడుతున్నారని చెప్పారు. మరుగుదొడ్లు నిర్మించుకొని ఎంత మంది వినియోగిస్తున్నారోతెలుసుకోవాలన్నారు. మరుగుదొడ్లు కట్టుకొని కూడా మలవిసర్జనకు బయటకు వెళ్తున్న వారు చాలా మంది ఉన్నారని అట్టి వారిని ఆపి వాళ్లకు మరుగుదొడ్లపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపత్‌రెడ్డి, ఉప సర్పంచ్ భీమన్నయాదవ్, వెంకటేష్‌గౌడ్, హెచ్ఎంసీ చైర్మన్ చాకలి శ్రీనివాసులు, కరోబార్ వెంకటేష్, వార్డు మెంబర్ కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప నామస్మరణంతో మారుమోగిన మహాపడిపూజ



మహాపడిపూజలో పాల్గొన్న భక్తులు

అమరచింత,జనవరి3,మనంన్యూస్: అమరచింత మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవంలో అయ్యప్ప నామస్మరణంతో మారుమోగింది. అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న హరిహర క్షేత్రంలో అయ్యప్ప మహాపడిపూజ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్పస్వాములు, శివస్వాములు పాల్గొని నియమ నిష్టలతో పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని భక్తమార్కండేయ దేవాలయం నుండి ఉదయం 8గంటల ప్రాంతంలో అయ్యప్ప పల్లకిసేవ, కలశం ఊరేగింపు చేశారు. గ్రామంలోని పురవీధుల గుండా అయ్యప్ప స్వాములు రంగులు చల్లుకొని భక్తి శ్రద్దలతో భజనలు చేస్తూ ఊరేగింపు చేశారు. గురుస్వాములు నర్సింహులు, రాజుదేశ్ పాండు ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మహాపడిపూజ కార్యక్రమాన్ని తిలకించడానికి మాజీ ఎమ్మెల్యేలు స్వర్ణసుధాకర్‌రెడ్డి, కొత్తకోట దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ గల్ఫ్ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ఆసిరెడ్డి, నరేష్‌రెడ్డి, ఎంపీటీసీ మహంకాళి విష్ణు, జడ్పీటీసీ బాలకిష్టన్నలు హాజరయ్యారు. పడిపూజ అనంతరం భక్తులకు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేయాలి

తాటిపాములు మృత్యుంజయుడు

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 3,మనం న్యూస్: తెలుగు సాహిత్యాన్ని నిరంతరం అధ్యయనం చేయాలని సుజన రంజని పత్రిక ప్రధాన సంపాదకులు తాటిపాముల మృత్యుంజయుడు అన్నారు. బుధవారం పిల్లల మర్రి రోడ్డులో గల సంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సావిత్రిబాయిపూలే జయంతి, ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకో పద్యాన్ని నేర్చుకోవాలని అన్నారు. చదువుతో పాటు తెలుగు సాహిత్యంలోని అనేక కథలు, నవలలు, కవితలు ఉన్నాయని వాటిని చదవాలన్నారు. తెలుగు భాషను తెలుగు సాహిత్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ప్రముఖకవి డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి, మాట్లాడుతూ తెలుగు పద్యాలను గేయాలను ఆలపిస్తూ సభికులను ఉర్రూతలూగించారు. తెలుగు పద్య వైభవాన్ని చాటి చెప్పారు. విశిష్ట అతిథి డాక్టర్ భీంపల్లిశ్రీకాంత్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని అందరూ తప్పక తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నపల్లి బాల్‌రెడ్డి, డాక్టర్ సురేఖారెడ్డి, సత్యనారాయణ, రావూరి వనజ, ఆకుల హేమలత, లక్ష్మీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

చిన్నచింతకుంట జనవరి 3,మనం న్యూస్ః

భారతదేశ తొలి మహిళా సంస్కరిని సమాజంలో కులతత్వం, పురుషాదిక్యత దోరణలు కలిగిన సమాజంలో సావిత్రిబాయిపూలే మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలు అయ్యి, పీడిత ప్రజలు, స్త్రీల విద్యాఅభివృద్ధికై కృషి చేసిన తొలితరం మహిళ, ఉద్యమకారిణి అహర్నిషలు స్త్రీల కోసం ఆమె శ్రమించిన నాయకి గొప్ప రచయిత్రి, దళితులకు పాఠశాలలు నడిపిన వ్యక్తి , స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానంగా కులమతాలకు అతీతంగా



సావిత్రిభాయిపూలేకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

విద్యను అభ్యసించాలని అది దేశ ప్రజల హక్కు అని చెప్పిన నాయకురాలు అయిన మూడవి శ్వాసాలు , ఆచరించినంత కాలం ప్రజల జీవితాల్లో మార్పురాదని తెలియజెప్పిన ఆమె సావిత్రిబాయి పూలే 1931జనవరి 3న మహారాష్ట్రలో జన్మించింది. ప్రజలు అందరూ ఆమెను కాంతిబాయిగా పిలి చేవారు. ఆమె జయంతి సందర్భంగా చిన్నచింతకుంట మండలంలోని వివిధ గ్రామాలలో వేడుకలను జరుపు కున్నారు. ఆమెచిత్రపటానికి పూలమా లలు ఆమె స్మతులను స్మరించుకు న్నారు.మండలంలోని కస్తూర్భా పాఠశాల లో విద్యార్థినీలతో మండల ఎంపిపి కాంతి ఆంజనేయులు పాల్గొని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పూలే వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ, పాఠశాల విద్యార్థులు

ఇటిక్యాలలో

ఇటిక్యాల జనవరి 3 మనం న్యూస్: భారతదేశ మొట్టమొదటి ఉపాద్యాయురాలు చదువులతల్లి సావిత్రీభాయి పూలే 187వ జయంతిపురస్కరించుకోని మండల పరిది లోని ఉదండాపురం, చాగాపురం, ఇటిక్యాల, మునగాల,తదితర గ్రామాలలోని పాఠశాలలో ఆమె చిత్రపటానిరి పూలమాలలు వేసి ఉపాద్యాయులు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్బంగా ఉపాద్యాయులు మాట్లాడుతూ దేశంలో మహిళలకు చదువుఉండాలిఅని పోరాటంచేసిన ఘనత ఆమెదే అన్నారు. చదువుల తల్లి సావిత్రిభాయి పూలేనిఆదర్శంగా తీసుకోని విద్యార్దినిలు ఉన్నతస్దానంలో రాణించాని సూచిం చారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకోని ముందుకుపోవాలి అని వివరించారు. ఈకార్య క్రమంలో కరుణాకర్, తిమ్మప్ప, రాంబాబు, సతీష్, కావలిమన్నెం,సర్పంచునడిపేన్న,రాజుకుమార్,మోహన్, రాజేష్,జీవరత్నం,ప్రకాశం,బీసన్న,బాబు,వేంకటేశ్వర్ రెడ్డి,దయాకర్,వేంకోజి,బలరామ్,సీకిందర్,జయప్రకాశ్,తదితరులు,పాల్గొన్నారు.

ఆర్డీఎస్ అధికారులను కలిసిన ఎమ్మెల్యే



అయిజ, జనవరి 03, మనం. న్యూస్ : ఈ ఏడాది సాగు చేసిన పంటలు పూర్తి స్థాయిలో చేతికి అందని కారణంగా మిగిలిన పంటలకు నీరు అందించాలని ఆర్డీఎస్ చీఫ్ ఇంజనీర్ ఖగేందర్‌ను ఎమ్మెల్యే ఎస్.ఎ. సంపత్ కుమార్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఆర్డీఎస్ నీళ్లు వదలాలని కోరారు. గిట్టుబాటు ధరలు లేక, మిగిలిన పంటలకు నీళ్లు లేక రైతులు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నార ని, పంటలకు నీళ్లు అందిస్తే తప్పా.. పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్డీఎస్ కాల్వకు ఐదు రోజుల పాటు ప్రతి రోజూ వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. రెండు మూడు రోజుల్లో ఆర్డీఎస్‌కు నీళ్లు వదులుతామని ఆర్డీఎస్ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట రైతులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

గిరిజనులకు ఎంపీడీవో కార్యాలయంలో నేడు ఇంటర్వ్యూలు

అడ్డాకల్ జనవరి 3,మనం న్యూస్ః ఎస్టీ కార్పోరేషన్ కింద ఎస్‌బీఐ అడ్డాకల్ మండల పరిదిలోని తిమ్మాయిపల్లి, కాటవరం, కాటవరం తాండా, తిమ్మాయిపల్లి తాండా గ్రామాలకు ఎస్టీ కార్పోరేషన్ కింద నేడు దరఖాస్తు చేసుకున్న గిరిజనులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపిడివో నర్సింగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు దారులు ఇంటర్వ్యూకు వచ్చే సమయంలో ధృవపత్రాన్ని తీసుకొని హాజరు కావాలని ఆయన కోరారు. ఈ ఇంటర్వ్యూలు ఉదయం 11గంటల నుండి నిర్వహిస్తామని ఎంపిడివో నర్సింగరావు తెలిపారు. ఇంటర్వ్యూలు జరిగే ప్రదేశం మండల పరిషత్ కార్యాలయంలో సకాలంలో రావాలని ఆయన కోరారు.

స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుదాం

మదనాపురం,జనవరి3,మనంన్యూస్ ఃగ్రామంలో పరిసరాల శుభ్రత పాటించి స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుదామని అజ్జకోలు సర్పంచు విజయేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంకుడుగుంతలు, మురికికాల్వల నిర్మాణాల కోసం గ్రామస్తులతో చర్చించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల బిల్లులు లబ్దిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

● ఎస్సై విష్ణు

లింగాల,జనవరి03, మనంన్యూస్ః క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని ఎస్సై విష్ణు అన్నారు.బుధవారం గురుకుల పాఠశాల స్టేడియంలో క్రికేట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. జిల్లా స్థాయిలోని డానియల్ అనే అకాడమీ ఆధ్వర్యంలో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా నలుమూలల నుండి అసక్తి గల క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 18 మందిని బ్యాట్‌మెంట్స్, బౌలర్స్‌ను ఎంపిక చేశారు. ఈనెల 20న అచ్చంపేట, డివిజన్ స్థాయిలో టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్సై విష్ణు

కార్యక్రమంలో డానియెల్ అకాడమీ నిర్వాహకులు శ్రీకాంత్, మహేష్,పిఈటిలు పాండు, శ్యాంసుందర్, సామాజిక కార్యకర్తబాలజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దుండగులను అరెస్టు చేయాలి



నిరసన సభలో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

లింగాల, జనవరి03, మనతంన్యూస్ః ఆంగ్లేయుల పాలనలో చోటుచేసుకున్న భీమా కొరేగామ్ పోరాటానికి 200 సంవత్సరాలు పూర్తైన సంధర్భంగా బుధవారం విజయోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దళితులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించకూడదని కొన్ని సంస్థలు ప్రతిష్టామ్ సంస్థలు అక్కడ జరిపిన విజయోత్సవ సభలో విధ్వాసం సష్టించి ఒక దళిత యువకుని ప్రాణాలు కూడా తీయడం జరిగిందన్నారు. దీనికి నిరసనగా లింగాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దళితులపై దాడి చేసిన సంస్థలపై విచారణ చేపట్టి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గౌరవ సలహదారులు బాలజీ, అశోక్, కుర్మయ్య,బాల్‌రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.


వరాహం దాడిలో విద్యార్థినికి గాయాలు

చిన్నచింతకుంట జనవరి 3,మనం న్యూస్ః చిన్నచి ంతకుంటలో పందులు స్వైర్య విహారం చేస్తున్నాయని అనేందుకు ఇదే నిదర్శనం. మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థినిపై మద్యాహ్నం సమయంలో పంది దాడి చేసిన ఘటన వెనకభాగాన గాయపర్చిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బుధవారం మద్యాహ్నం సమయంలో తుమనశ్రీ యూ కేజీ, అనే విద్యార్థిని గాయాలై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఏమని ఆరా తీయగా పంది దాడి చేయడం వల్ల గాయం అయ్యిందని , తమది ఏదులాపురం గ్రామమని విద్యార్తిని తెలిపింది. ఆసుపత్రి వైద్య సిబ్బంది పాపకు చికిత్స నిర్వహించి వివరాలు తెలుసు కున్నారు. చాలా రోజులుగా గ్రామంలో పందుల సమస్య విఫరీ తంగా మారింది. బయటి ప్రాంతాల వ్యక్తులు కూడా ఇక్కడ పందు లు వదులుతున్నారని గ్రామసుతలు ఆరోపిస్తున్నారు. ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. తక్షణమే చర్యలు తీసుకోకపోతే సమస్య మరింత పెరుగుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.



పందుల దాడిలో గాయపడిన విద్యార్థిని

పీఆర్‌టీయు క్యాలెండర్,డైరీని ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ జనార్దన్‌రావు

నాగర్‌కర్నూల్‌రూరల్, జనవరి03, మనం న్యూస్ః జిల్లా విద్యాధికారి కార్యాలయంలో పిఆర్‌టియు క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన జిల్లా విద్యాదికారి జనార్దన్‌రావు ఈ సంధర్భంగా ఆయన మాటాడుతూ నూతన జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచాల్సిన అవసరం ఉందనీ, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తమవిధులు సక్ర మంగా నిర్వహించి నాణ్యమైన విద్యను అందించి మంచి గుర్తింపు తీసుకరావాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో రాణించాలి

ఇటిక్యాల జనవరి 3 మనంన్యూస్: మండల పరిదిలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్దిలు బాగా చదువుకోని మార్చిలో జరిగేపదవ తరగతి పరీక్షలో బాగారాసి ప్రథమ శ్రేణిలో రాణించాలని. జోగులాంబ గద్వాలజిల్లా డి.ఇ.ఓ.వేణుగోపాల్ అన్నారు. బుదవారం మండల పరిదిలోని ఉదండాపురం ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులను పర్యవేక్షించారు. పదవ తరగతివిద్యార్దులతో మాట్లాడి బాగా చదువుకోని పరీక్షలో మండల స్దాయిలో రాణించాలని విద్యార్దులకు వివరించారు. ఈసందర్బ ంగా గ్రామానికి చేందిన యువకులు రాజుకుమార్ రాజే ష్‌లు డి.ఇ,ఓ. దృష్టికి పాఠశాల సమస్యలను వివరించారు. పాఠశా లకు కంపౌండ్ వాల్ నిర్మాణం అదనపు తరగతి గదులు, పిఇటిని నియమించాలని కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.

వ్యవసాయ అధికారుల
డైరీని ఆవిష్కరించిన కలెక్టర్


డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ శ్వేతామహంతి

వనపర్తి రూరల్,జనవరి3,మనంన్యూస్ః వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం 2018 డైరీని బుధవారం వనపర్తి జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి ఆవిష్కరించారు. డైరితో పాటు క్యాలెండర్, టెబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎఓ అధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి, వ్యవసాయ అధికారులు కురుమయ్య, హనుమంతురెడ్డి, రఘురాం, అనిల్, వెంకటేష్, శ్రీనివాస్, హైమావతి, హరిత తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన మంత్రి జూపల్లి

వీపనగండ్ల, జనవరి3,మనం న్యూస్ః వీపన గండ్ల మండల కేంద్రంలో టీఆర్ ఎస్ పార్టీ సీని యర్ నాయ కుడు ఎత్తం కృష్ణయ్య ఆనారోగ్యంతో ఉండడంతో పంచాయతిరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఉదయం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ముందుగా మండల కేంద్రంలో సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించారు. అనంతరం టీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎత్తం కృష్ణయ్య ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ మీరు కొద్ది కాలం పాటు విశ్రాంతి తీసుకోవాలని ఆయన తెలిపారు. మంత్రి వెంట ఎంపీపీ లావణ్య కృష్ణప్రసాద్, ఎత్తం బాలస్వామి, చిన్నికృష్ణ, రాముడు తదితరులు ఉన్నారు.


కృష్ణయ్యను పరామర్శిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నూతన గ్రామ కమిటీ ఎన్నిక



అయిజ, జనవరి 03, మనం. న్యూస్ : మండల పరిధిలోని నడిగడ్డ యువత అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు బొమ్మల రామకృష్ణ ముదిరాజ్, మండల అధ్యక్షులు కుర్వ వీరేష్ ఆధ్వర్యంలో కేశవరం గ్రామంలో నడిగడ్డ యువత గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తెలుగు సవారి, ఉపాధ్యక్షులుగా హరికృష్ణ, ప్రభాకర్, ప్రధాన కార్యదర్శులుగా కె. మల్లేష్, కొమ్ము భీముడు, కో-శాధికారిగా రామకృష్ణ, శ్రీరాముడు, అధికార ప్రతినిధులుగా తెలుగు రాజు, చంటి, ట్రేజరర్లు కె. రామాంజనేయులు, పి. రంగన్న, కన్వీనర్లుగా కుమ్మరి భీముడు, రంగస్వామి, కో-కన్వీనర్లుగా దావీదు, నర్సింహులు, కార్యదర్శులుగా రంగస్వామి, గోపాల్, అన్నయ్య, భీముడు, మద్దిలేటి, ఎల్లప్ప, పరుశరాముడు, దేవరాజు, శేఖర్, వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలంపూర్ నియోజకవర్గం కార్యదర్శి గుండ్ల వీరేష్, మండల ఉపాధ్యక్షులు బోయ సత్యం తదితరులు హాజరు అయ్యారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


కాలవరం ప్రధానోపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయుల ఫోరం

చిన్నంబావి,జనవరి3,మనంన్యూస్ః మండల కేంద్రంలోని టీమాస్ ఆధ్వర్యంలో ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలు రమణమ్మ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి దేశానికి యావత్ ప్రపంచానికి, సృష్టికి ములమైన మహిళా జాతి అని తెలిపారు. తదుపరి టీమాస్ కన్వీనర్ దేవేందర్ వివిధ అంశాలపై మాట్లాడుతూ దేశ రాష్ట్ర సంపదను సృష్టిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బిసి, ఎంబిసి, మైనార్టీ జాతులను విస్మరించి ఓటు బ్యాంకులుగా ఉపయోగించునుకుటే సహించమని అన్నారు. పాలకులు కుల వృత్తులను పునరుద్ధరించి పాలన కొనసాగిస్తామన్నా మాట విస్మరించారన్నారు. ఉద్యోగాలు లేవు, ఉపాధి లేదు అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, రాజేష్, కృష్ణయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లిలో...

భారతజాతి మహిళా విద్యా వెలుగుకు ఆదర్శం సావిత్రిభాయి పూలే అని మండల విద్యాధికారి రాజశేఖర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విద్యావనరుల కేంద్రంలో సావిత్రిభాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎంఈఓ రాజశేఖర్, ఎ ంపిడిఓ కాళీంధిని, ఎస్సై విజయభాస్కర్, ఏఎస్సై అంజయ్య, స్థానిక సర్పంచ్ నిర్మలమ్మ సావిత్రిభాయి పూలే సేవలను కొనియాడారు. అదేవిధంగా స్థానిక గురుకుల బాలికల పాఠశాలలో బీసి సంక్షేమ సంఘం అడ్‌హక్ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసి సంఘం జిల్లా అధ్యక్షులు పిడికిళ్ళ శ్రీనివాసులు, కన్వీనర్ బోయరాజు, ప్రధాన కార్యదర్శి అరవింద్‌గౌడ్, ఉపాధ్యక్షులు బత్తుల వెంకటయ్య, జంపుల తిరుపతయ్య, కార్యదర్శి సుధాకర్‌గౌడ్, బిఎస్పీ నాయకులు మల్లేష్‌బాబు, టిఆర్ఎస్‌వి నాయకులు స్టాలిన్, టిఆర్ఎస్ మ ండల నాయకులు బి.రాములు, సత్యం, ప్రకాష్, కష్ణ, ఉపాధ్యాయబందం తదితరులు పాల్గొన్నారు.


లింగాలలో...

లింగాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబటిపల్లి ఉన్నత పాఠశాలో సావిత్రిభాయి పూలే 187వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సావిత్రిభాయి పూలే అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాలగ్రామ సర్పంచ్ నిరంజన్, అంబేద్కర్ యువజన మండలాధ్యక్షులు తగిలి అరుణ్ కుమార్, జిహెచ్‌ఎంలు,తహేర్‌పాష, చెన్నయ్య, మండల విద్యాధికారి పాండు, అశోక్, బాలజీ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో:

దేశంలోనే మహిళలకు చదువు నేర్పిన మొట్టమొదటి మహి ళా ఉపాద్యాయురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచిందని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేధిక వనపర్తి మండలం కమిటీ ఆధ్వర్యంలోని 7వ వార్డులో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానువాద సిద్ధాంతం ప్రకారం స్త్రీలకు చదువు నేర్చుకునే హక్కు లేదు కానీ మను సిద్ధాంతాన్ని కాదని జ్యోతిరావు పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించారని ఆ విద్యాను సావిత్రిబాయి పూలే కూడా తాను నేర్చుకున్న చదువును ఇతరులకు, మహిళలకు కూడా నేర్పించిందని ఆయన అన్నారు. దళిత మహిళలకు కూడా ప్రత్యేకంగా విద్యా నేర్పుటకై శ్రమించిందని 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే పీడిత జాతుల విముక్తి కోసం అగ్రవర్ణాల కులాల ఆధిపత్య దోరణికి వ్యతిరేకంగా మహిళా స్వేచ్ఛ సమానత్వంకు అనునిత్యం పోరాడిన సామాజిక ఉద్యమ విప్లవకారిని సావిత్రిబాయి అని ఆయన కొనియాడారు. బ్రిటీష్ కాలంలోనే ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైందని నేడు బీజేపీ ప్రభుత్వం స్త్రీని మళ్లీ బానిసత్వం వైపు వెళ్లమని చెప్పేందుకు కుట్రలు పన్నుతుందని అన్నారు. దళితులపై దాడులు చేయిస్తున్నారని మను సిద్ధాంతాన్ని మనపై రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజాతంత్రవాదులంతా దీనిని వ్యతిరేకించాలని సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె ఆశయ సాధనకు టీమాస్ ఫోరం కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీమాస్ ఫోరం నాయకులు మధన్, డి.కురుమయ్య, గోపాలకృష్ణ, రాము, గంధం నాగరాజు, నక్కరాములు, కురుమయ్య, మన్యం, రత్నయ్య, శాంతన్న, లక్ష్మి, కళ్యాణ్, మహేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో:


టిమాస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహిస్తున్న దృశ్యం.


సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న పుట్ట ఆంజనేయులు

భారతదేశ మొట్టమొదట మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 187 వ జయంతి ఉత్సవాలు ఉప్పునుంతల మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేధిక (టీమాస్ ఫోరం) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీమాస్ ఫోరం మండల నేతలు ఎం. రామచంద్రయ్య, బొల్లె లక్ష్మయ్య పాత్కుల రామచంద్రయ్య, ఆచారి, లింగస్వామి, పి.నిరంజన్, బి. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్‌లో:

టీమాస్ ఆధ్వర్యంలో నడింపల్లి గ్రామంలో సావిత్రీ బాయి జయంతి సి.మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులు గా టీమాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ సావిత్రి బాయి బడుగు బలహీన వర్గాల నాయకురాలు అన్నారు. ఆమె నిర్లక్ష్యరాస్యులుగా ఉన్నప్పుడు ఆమె భర్త జ్యోతిరావు పూలె ఆమెకు చదువు నెర్పించినాడన్నారు. ఆమె ముదిరాజు కులములో పుట్టిందన్నారు. ఆమెను చదవనీయకుండా అగ్రవర్ణాల వారు ఆమెపై పశువులపేడతో కొట్టడం జరిగిందన్నారు. అయినా పట్టువదలక చదువుపై మక్కువతో వారిపై పోరాటం చేసి నేను ఎందుకు చదవకూడదన్నారు. ఆయన భారత దేశ చరిత్రలోనే మొట్టమొదటి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో నడింపల్లి టీమాస్ ఫోరం నాయకులు జి.పరుశరాములు, సి.కృష్ణయ్య, ప్రశాంత్, అదేవిధంగా టీమాస్ ఫోరం రాష్ట్ర నాయకులు ధర్మానాయక్; అచ్చంపేట కన్వీనర్ డా.యం.యం.గౌడ్, టి.సత్యానారాయణ; లాలు, ఆంనేయులు పాల్గొన్నారు.

అడ్డాకల్‌లో:

ఎన్ఎఫ్‌డబ్ల్యూటి జాతీయ మహిళా ఉపాద్యాయుల పోరం అడ్డాకల్, ముసాపేట్ మండలాల యూటీఎఫ్ అద్యక్షులు, కార్యదర్శులు కలిసి ఉమ్మడి మండలాలలో పని చేస్తున్న మహిళా టీచర్లను బుధవారం ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా రెండు మండలాల విద్యా అధికారుల సలహా మేరకు 23మంది టీచర్లను ఎంపిక చేశారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలు అయిన సావిత్రిబాయిపూలే 187వ జయంతి సందర్భంగాఎమ్మార్సి భవనము యందు 23మంది మహిళా టీచర్లకు సన్మాన కార్యక్రమం జరిపారు. మద్యాహ్నం 2గంటలకు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్తానిక సర్పంచ్ రఘు, ఎంపిటిసి శ్రీనివాసులు , జెడ్పిటిసి వామన్‌గౌడ్, ఎంపీపీ భగ్గి కమలమ్మ, తహశిల్దార్ కళ్యాణి, ఎంపిడివో నర్సింగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మెడికల్ ఆఫీసర్ ఎంఈవో మూసాపేట్, సోదర సంఘాల అద్యక్షులు సన్మాన గ్రహితలు, వివిధ పాఠశాల ప్రదానోపాద్యాయులు, తదితరులు వారిని సన్మానించారు.

ప్రాజెక్టులో నిర్వాసిలను ఆదుకోవాలి

– జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన గిరిజన సేవా సంఘం

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 3,మనం న్యూస్:మహబూబ్‌నగర్ జిల్లాలో భూత్పూర్ మండలంలో కర్వేన ప్రాజెక్టు కింద భూములు, ఇండ్లు ఇతర స్థిరాస్తి కోల్పోతున్న గిరిజన నిర్వాసిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ఆదుకోవాలని జిల్లా గిరిజన సేవా సంఘం అద్యక్ష,కార్యదర్శులు జర్పుల లక్ష్మణ్‌నాయక్, బి.లక్ష్మణ్‌నాయక్, ట్రెజరర్ హరిచందర్‌చౌహాన్‌లు కోరారు. ఆ ప్రాజెక్టు కింద సర్వం కోల్పోయిన గిరిజనులను ఆర్తిక సహాయం అందించేటప్పుడు వివక్ష చూయించకుండా అన్ని రకాలుగా సహాయం అందించి, భూనిర్వాసితుల కుటుంబాలను కలెక్టర్ ప్రత్యేకచొరవతో గిరిజనులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఏబిబర్దన్ ద్వితీయ వర్ధంతి

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి03, మనంన్యూస్ః జీవితం మొత్తం నిత్యం పేదలు, కార్మికులు, కర్షకుల కోసం పరితపించి పోరాడిన యోధుడు ఎబి బర్దాన్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహ్మా అన్నాడు. బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో బర్దాన్ ద్వితీయ వర్దంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని కొండ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసుల అభివద్దికోసానికి నిరంతరం పరితపిస్తూ ఖనిజ సంపదల వెలికితీతలపై ఆదివాసులను అడవుల నుంచి ఖాలీ చేయాలనే కుట్రలపైన వారిని సమీకరించి దేశ రాజధానిలో ఆందోళన నిర్వహించిన ఏకైక జాతీయ నేత ఎబిబర్దార్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హెచ్ ఆనంద్‌జీ, టి. నర్సింహ్మ,బార్ల వెంకటయ్య, పట్టణ కార్యదర్శి వంకేశ్వరం శ్రీనివాస్, రవీంద్రాచారి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చెన్నదాసు, నాయకులు ఎండీ ఖాజ,ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేట్ లీఫ్టింగ్‌లో రాణిస్తున్న సింధు

మదనాపురం,జనవరి3,మనంన్యూస్:మండల పరిధిలోని కొన్నూరు గ్రామానికి చెందిన సింధు వేట్ లీఫ్టింగ్ క్రీడలో సత్తా చాటుతుంది. సింధు ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయి పలు పోటీల్లో పాల్గొని 10 మెడల్స్ సాధించిందని గ్రామ ఎంపీటీసీ అనంత జయంతి తెలిపారు. ప్రభుత్వం ఆర్ధిక సహయం అందిస్తే మంచి శిక్షణ తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చూపిస్తానని సింధు తెలిపిందని వారు పేర్కొన్నారు. సింధు ప్రతిభను గుర్తించిన ఎంపీటీసీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డికి విన్నవించడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే టీఆర్ఎస్ నాయకులు సింధుతో కలిసి బుధవారం సాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డిని కలిశారు. ప్రభుత్వం సింధుకు రూ.5లక్షలు ఆర్ధిక సహయం అందించాలని ఎమ్మె ల్యే కోరినట్లు టీఆర్ఎస్ నాయకులు హనుమాన్‌రావు తెలిపారు.

స్ఫూర్తి దాయం సావిత్రి పూలే జీవితం

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 3,మనం న్యూస్ః భారతతొలి మమిళా ఉపాద్యాయునిగా స్త్రీల, చదువు కోసం పరితపించిన త్యాగమూర్తి సావిత్రీబాయిపూలే అని తెలుగు అద్యాపకురాలు పుష్పలత అన్నారు. స్తానిక ఎన్‌టీఆర్ డిగ్రీర కళాశాలలో టీమాస్ సాహిత్యవేదిక ఆద్వర్యంలో బుధవారం జరిగిన కవి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని ప్రసంగించారు. సావిత్రిబాయిపూలే కృషి ఫలితంగానే నేడు మహిళలు ఉన్నత శిఖరాలు అందుకొని, ఫలాలు పొందుతున్నట్లు ఆమె అభిప్రాయపడ్డారు. సమాజాభ్యున్నతికి పూలే దంపతుల కృషి ఎనలేనిదని ఆమె కొనియాడారు. వారి స్ఫూర్తితో సమాజసేవకు ముందు నడవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కవులు వల్లబాపురం జనార్దన్, ఖాజామైనోద్దీన్, బాదెపల్లి వెంకటయ్యగౌడ్, లక్ష్మినరసింహ్మా, తదితరులు తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమానికి టీమాస్ సాహితీవేదిక ఛైర్మన్ చరన్, అద్యక్షత వహించగా కార్యవర్గ సభ్యులు ఖాజామైనోద్దీన్, ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన ఎంఇఓ

అలంపూర్, జనవరి 03, మనం. న్యూస్ : మండల పరిధిలోని లింగనవాయి, కోనేరు, ఉట్కూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంఇఓ అశోక్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించి చదవడం, రాయడం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం, రిజిస్టర్లు, పాఠశాల రికార్డులను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పర్చేందుకు మెళకువలతో పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్నం 2గంటలకు ఎమ్మార్సీ భవనంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శాల, సిద్ధిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల స్థితిగతుల గురించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



జయంతిని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



సావిత్రిబాయి పూలే వేషధారణలో విద్యార్థిని

అలంపూర్, జనవరి 03, మనం. న్యూస్ : పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాల, న్యూప్లాట్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తక్కశిల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే 187వ. జయంతిని ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం ఘనంగా నిర్వహించారు. జిహెచ్‌ఎంలు కె. వెంకటరంగయ్య, డి.రాములు, సర్పంచు పి. జయరాముడు, ప్రధానోపాధ్యాయురాలు నిర్మలమ్మ, ఆర్పీలు రమేష్, వెంకటేష్, ఉపాధ్యాయులు ప్రభాకర్‌లు సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలన్నారు. సావిత్రిబాయి 1831న మహారాష్ట్రలోని సతార్ జిల్లాలో జన్మించారని తెలిపారు. ఆమెది రైతు కుటుంబమని, వీరి కుటంబానికి తెలంగాణ ప్రాంతానికి బంధుత్వం ఉందన్నారు. భర్త జ్యోతిరావు పూలేనే ఆమెకు విద్యాభ్యాసం నేర్పించారని గుర్తు చేశారు. అట్టడుగు వర్గాల దళిత మహిళలకు చదువు ప్రాముఖ్యతను వివరిస్తూ.. ముందుకు సాగిందన్నారు. ఆధిపత్య వర్గాలను దిక్కరించి దేశంలో మొట్టమొదటి పాఠశాలను స్థాపించి సత్యశోధక్ సమాజాన్ని ఏర్పాటు చేశారన్నారు. దేశంలోనే మొదటి ఉపాధ్యాయురాలిగా పేరొందారని తెలిపారు. మహి ళా లోకానికి అక్షరాల వెలుగులు నింపిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆనాడే ఆడ పిల్లల చదువు కోసం ఆరాట పడారని, ఆగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ప్రశ్నించే జ్యోతిరావు పూలే ద్వారా చైతన్యం పొందారని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు నిర్మలమ్మను, తక్కశిల మహిళా ఉపాధ్యాయులు రాధిక, శోభ, గాయత్రి, లక్ష్మి, జమునలను విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్ణాకర్, రాజారెడ్డి, ఆనందరావు, ఎల్. వెంకట్రాంరెడ్డి, అబీబ్‌బాష, శేఖర్‌లు పాల్గొన్నారు. పుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే వేధరణలో విద్యార్థిని ఆకట్టుకుంది.

నిర్మల్ పురస్కార్ అవార్డు

లక్ష్యంగా పని చేయాలి



గోపాల్‌పేట,జనవరి3,మనంన్యూస్ : గ్రామానికి నిర్మల్ పురస్కార్ అవార్డు లక్ష్యంగా పని చేయాలని తాడిపర్తి సర్పంచు గుండ్రాతి గణేష్‌గౌడ్ కోరారు. బుధవారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామ పంచాయతి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామంలో అన్ని పనులు పూర్తి చేసి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అందరూ సహకరించాలని గ్రామానికి నిర్మల్ పురస్కార్ అవార్డు లక్ష్యంగా పని చేయాలని వార్డు సభ్యులను కోరారు. గ్రామంలో ఇప్పటికే వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందని మిగిలిపోయిన వ్యక్తిగత మరుగుదొడ్లను వందశాతం పూర్తి చేసి మలమూత్ర విసర్జన రహీత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. జిల్లాలోనే తాడిపర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. గ్రామంలో ఎటువంటి సమస్య లేకుండా అన్ని కార్యక్రమాలను చేపడుతున్నామని కుల మతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న 10 మంది లబ్ధిదారులకు రూ.60వేల చెక్కులను ఆయన అందజేశారు. గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చుడాలని వాటార్ మెన్లను, కారోబార్‌లను కోరారు. విద్యుత్ సమస్య లేకుండా ప్రతి వీధిలో విద్యుత్ ధీపాలు వెలిగే విధంగా చుడాలని సూచించారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం, మిని వాటార్ ట్యాంకుల పరిశుభ్రత, డ్రైనేజీ కాల్వలను ఆయన పరిశీలించారు. గ్రామంలో ఎక్కడా కూడా మురికిలేకుండా మరుగుదొడ్లను శుభ్ర పరిచాలని, గ్రామం అపరిశుభ్రంగా మారకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని కోరారు. వ్యక్తిగతం పరిశుభ్రతను పాటిస్తే ఆనారోగ్యాలు రాకుండా చుసుకోవచ్చని ప్రతి ఒకరు పరిశుభ్రతను పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జైపాల్‌రెడ్డి, వార్డు మెంబర్లు ఉపేందర్‌యాదవ్, నాగరాజు, దేవమ్మ, మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి బస్సు, కారు ఢీ



ప్రమాదంలో ద్వంసమైన కారు

వనపర్తి మనం ప్రతినిధి, జనవరి 3, మనం న్యూస్: వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం కోదాడ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు కారు ఢీకొన్ని పట్టణంలో రాకపోకలు స్తంబించాయి. కోదాడ నుండి వనపర్తికి ఆర్టీసి బస్సు వస్తుండగా పాలిటెక్నిక్ ముందు కారును ఓవర్‌టెక్ చేయబోయి ఢీకొట్టింది. దీంతో కారు స్వల్పంగా ద్వంసం అయింది. కారులో ఉన్న వారు దిగి ఆర్టీసి బస్సును నిలిపివేశారు. ముందుగానే పట్టణంలో ఇరుకుగా రోడ్డు ఉండడంతో అంబేద్కర్ చౌక్ నుండి కొత్త బస్టాండ్ వరకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రమాదంలో కారు ద్వంసం కావడంతతో ఆర్టీసి బస్సు డ్రైవర్‌తో వాగ్వివాదానికి దిగారు. అరగంట పాటు ట్రాఫిక్ స్తంబించిపోయింది. పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధికరించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడంతో ప్రతినిత్యం ప్రజలు, వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకు రోడ్లతో ప్రయాణికులకు తిప్పలు తపడం లేదు. ప్రాణాలు పోతున్న పాలకులు రోడ్డు విస్తరణ గురించి పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

అచ్చంపేట,జనవరి 03,మనం న్యూస్: భారతదేశ తొలి మాహిళ విర నారి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు అచ్చంపేట పట్టణంలో వివిద పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అమే చేసిన పనులనుగురించిపలువురుకోనియాడారు.అమ్రాబాద్‌లోస్వేరోస్ అధ్వర్యలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు మండలకేద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 187 వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅథిదిగ స్థానిక ఎస్సై జాహగీర్ యాదవ్ హజరైయారు. అనంతరం అయన మాట్లాడుతు భారతదేశంలో తొలి మాహిళ సంఘ సంస్కరిణి సావిత్రిబాయి పూలే సమాజంలోని కులాత త్వం, పురుషఅదిక్యత ధోరణి పారదోలిన ఘనతను విద్యార్థులకు వివరించాడు. ప్రస్తుతం మాహిళలకోసం అనేక చట్టాలు ఉన్నయని తెలిపారు. అమ్రాబాద్ ప్రాతంలో బడుగు బలాహిన వర్గాల ప్రజలు ఉన్నరన్నా రు. తల్లిదండ్రులు తమ పిల్లలను బడిలో చేర్పించాలి అదేవిదంగా తోటి వారిని బడిలో చేర్పించే విదంగా ముందుకు రావలని కోరారు. పేదరికం పేరుతో చేల్డ్ మ్యారేజేస్ చేస్తుంన్నారు. పేళ్లిల్లు చేసిన వారిపై నిర్బయ చట్టం కింద 100కు డయల్ చేయలన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందేనా.?

- వేదిస్తున్న సిబ్బంది, వైద్యుల కొరత
- ఎమ్మెల్యే ఎస్.ఎ. సంపత్ కుమార్
- ఆస్పత్రి డెవలప్ మెంట్ కమిటీ సమావేశం



ఆస్పత్రి డెవలప్ మెంట్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అలంపూర్, జనవరి 03, మనం. న్యూస్ : ప్రభుత్వ ఆస్పత్రుల్లో వేదిస్తున్న సిబ్బంది, వైద్యుల కొరత వల్ల ప్రజలకు మెరుగైన వైద్యం ఎలా అందుతుందని ఎమ్మెల్యే ఎస్.ఎ. సంపత్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు, వైద్యులు, సిబ్బంది కొరతపై ఎమ్మెల్యే సమావేశంలో చర్చించారు. మూడున్నరేళ్లుగా వైద్యులు లేక కొన్ని ఆస్పత్రుల్లో ప్రజలకు వైద్యం అందడం లేదన్నారు. రాజోళి, రామాపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నూతనంగా నిర్మించినా.. సిబ్బంది లేక ప్రారంభించడం లేదన్నారు. అలంపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఉన్న వైద్యులే అన్ని సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆరోగ్య శాఖలో కొత్త పోస్టుల నియామకం లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఓపీ నమోదు, మెడిషన్ల పంపిణీ కోసం అదనపు గది నిర్మాణానికి ఆమోదం తెలిపారు. మౌలిక సౌకర్యాలు రోగులకు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. సమావేశంలో మొత్తం ఆరు అంశాలపై చర్చించారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్, ల్యాబ్ టెక్నీషియన్, వాటర్ మ్యాన్, థియేటర్ అసిస్టెంట్, డార్క్‌రూం అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యేకు తెలిపారు. ఆస్పత్రిలో ప్రస్తుతం 150ఫీట్ల బోరు వేశారని ఇందులో నీళ్లు అందవని, అదే బోరును మరింత లోతుకు తవ్వాలని సూచించారు. ఆస్పత్రి మేంటనెన్స్ కోసం ఖర్చు చేసిన రూ. 63వేలా 464లు చెల్లించేందుకు అనుమతించారు. ఆస్పత్రి నిధుల నుండి రూ. 16వేలా 700లు అడ్వాన్స్ బిల్లుల చెల్లింపు కోసం అనుమతి కోరారు. రూ. 3లక్షలతో అదనపు గది నిర్మాణం కోసం ప్రయత్నించాలన్నారు. ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచేందుకు 'కాయ కల్ప' ప్రోగ్రాంకు నిధులు కేటాయించాలని తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రి అభివృద్ధి కమిటీలో రూ. 5లక్షలా 98వేలా 770లు ఉండగా... రూ. 12వేలను ఖర్చు చేశారు. రూ. 5లక్షలా 86వేలా 770లు ఉన్నాయి.

రూ. 24లక్షలతో ఏం పనులు చేశారు...

మౌలిక సౌకర్యాలు, ఆస్పత్రి అభివృద్ధి కోసం మంజూరైన రూ. 24 లక్షలతో ఏం పనులు చేశారని ఎమ్మెల్యే సంపత్ కుమార్ ప్రశ్నించారు. ఆస్పత్రిలో పనులు చేశానని అందు కోసం బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ అడుగుతున్నట్లు డాక్టర్ సునీత సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రూ. 24 లక్షలు ఎప్పుడు మంజూరు అయ్యాయి, ఎందు కోసం, పనులు ఎన్ని చేశార ంటూ ఎమ్మెల్యే ఆరా తీశారు. చేసిన పనులను ఎమ్మెల్యే, వైద్యులు పరిశీలించారు. ఎస్టీమేషన్ ప్రకారం పనులు చేయలేదని, రూ. 24లక్షల పనులు కన్పించడం లేదని బిల్లులు నిలిపి వేయాలని సంబంధిత డిఇకి ఫోన్‌లో సూచించారు. సమావేశంలో జెడ్పిటిసి సూర్యబాబుగౌడ్, సర్పంచు పి. జయరాముడు, ఇన్‌ఛార్జీ డాక్టర్ బత్తుల సునీత, డాక్టర్ శ్రీనివాసులు, ఎంపిటిసి సదానందమూర్తి, కాంగ్రెస్ నాయకులు అడ్డాకుల రాము, రుక్మద్దీన్, ఇంతియాజ్, రామకృష్ణ, నాగభూషణం, దుబ్బ వెంకటేశ్వర్లు, నర్సింహ్మా, శివ, పరుశరాం, ఫార్మసిస్టు నర్సింహ్మా, యుడిసి మల్లప్ప పాల్గొన్నారు.

వైన్ షాపును ఆస్పత్రికి దూరంగా ఉంచాలి...

మద్యం షాపును ఆస్పత్రికి దూరంగా ఉంచేలా చూడాలని వైద్యులు ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను కోరారు. ఆస్పత్రికి దగ్గరగా ఉండడం వల్ల మద్యం సేవిం చిన వారు ఇటు వైపు తిరగడంతో రోగులు ఇబ్బందులకు గురౌతున్నారని తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. మద్యం షాపు ఆస్పత్రికి 100 మీటర్ల దూరంలో ఉందా అని ఆరా తీశారు. మరో సారి కొలత లు వేసి పరిశీలించాలన్నారు. ప్రతి రోజూ మద్యం సేవించిన వారితో ఆస్పత్రి వద్ద ఇబ్బందులు తలెత్తుతు న్నాయని అన్నారు. ఆస్పత్రికి వచ్చే వారు అనారోగ్యంతో వస్తున్నారా.. లేక తాగి ఊగుతూ వస్తున్నారా.. వైద్యులకు అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు.

నిర్దేశించిన సమయంలో డబుల్‌బెడ్‌రూంలను పూర్తి చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 3,మనం న్యూస్ః మహబూబ్‌నగర్ జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంబంధిత అధికారులు ఆ దిశగా పని చేయాలని జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్, స్తానిక శాసన సభ్యులు వి.శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించి అనంతరం వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలు వీరన్నపేట, దివిటిపల్లి, క్రిస్టియన్‌పల్లి, పాతపాలమూరు, పాత తోటలో నిర్మాణం జరుగుతున్న ఇండ్ల నిర్మాణాల ప్రగతికై పనులలో ఆలసత్వంపై అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు అందించాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ పథకం చేపట్టినందున అధికారులు పనులలో వేగం పెంచి ముందుకుపోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. పూర్తి అయిన ఇండ్ల ఈ నెల చివరి నాటికి లాటరి తీసే విధంగా చూడాలని క్రిష్టియన్‌పల్లిలో ఫేస్ 2 పనుల టెండర్లు ఎంత వరకు వచ్చాయి. రెండు పడక గదుల ఇండ్లు లబ్దిదారులకు అందజేసిన వాటిలో నీటి కొరత ఉందని మా దృష్టికి వచ్చిందని వెంటనే యుద్దప్రాతిపదికన నీటి కొరతను తీర్చే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్బన్ , రూరల్ రెండు పడక గదుల ఇండ్ల నిర్మానంలో లబ్దిదారులను గురించి ఇది మీ ఇల్లు అనేది తెలియజేసినట్లయితే సొంత ఇంటి మాదిరిగా దగ్గర ఉండి నిర్మాణంలో భాగస్వామ్యం అవుతాడని, ఆ విధంగా అధికారులు చూడవలసిన అవసరం ఉందని వారు అన్నారు. అనంతరం బైపాస్ రోడ్డు విస్తరణ పనులు ఎస్‌విఎస్ నుండి క్రిస్టియన్‌పల్లి వరకు వేగవంతం చేయాలని, అక్కడక్కడ కొన్ని చిన్నచిన్న సమస్యలు ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని, సంబంధిత అదికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనులను ముందుకు తీసుకుపోవల్సిన భాద్యత మీపై ఉందని, సర్వే నెంబర్ 19 మాత్రమే అవార్డు పాస్ చేయాల్సి వుందని దీనిని వెంటనే బైపాస్ పులలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డివో లక్ష్మినారాయణ, ఆర్‌అండ్‌బీ ఈఈ, ఎసీ పంచాయతీరాజ్, హౌజింగ్ పిడి రమణరావు, అర్బన్ తహశిల్దార్ ప్రభాకర్, సర్వేయర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అదికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మఖ్తల్ జనవరి 3,మనం న్యూస్ః మఖ్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాస గృహంలో బుధవారం పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్‌ను చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపద్యాయ సంఘాలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పాటు ఆయుతధర్మదీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఉపాద్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ , సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ, ఉపాద్యాయ సంఘాలు కొట్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశా రు. ఈ నెల 7న పెద్ద ఎత్తున సీఎం సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో పెద్ద ఎత్తున దీక్ష చేపడు తున్నామని అన్నారు. అంద రూ తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మినారాయణ, మార్కేట్ కమిటి చైర్మన్, నర్సింహాగౌడ్, అనుగొండ సర్పంచ్ గోవర ్దన్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఉపాద్యాయ సంఘాల నేతలు శ్రీనివాస్‌రెడ్డి, కతలయ్య రాంగోపాల్, తిరుమల్‌రావు, వెంకట్రాములు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.